

## ఆకుపచ్చ తెలంగాణ ప్రాంతంగా మార్చిన చరిత్ర కెసిఆర్ ప్రభుత్వానిదే : మంత్రి హరీష్‌రావు

14లో...


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 30, సెప్టెంబర్ 2023 | 16 పేజీలు


## ఎన్నికలు సమీపిస్తున్న వేళ....

# అభివృద్ధి పనులు వేగవంతం

### మంత్రుల సుడిగాలి పర్యటన

- అక్టోబర్ 2న సూర్యాపేటలో ఐటి హబ్‌ను ప్రారంభించనున్న మంత్రి కెటిఆర్
- ప్రతిపక్షాలకు దిమ్మ తిరిగే మ్యానిఫెస్టో ప్రకటించనున్న సిఎం కెసిఆర్

ప్రభాతవార్త

సూర్యాపేట : ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు సమయం సమీపిస్తుండడంతో అధికార పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ఉరుకులు, పరుగులు పెడుతున్నారు. అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించారు. నోటిఫికేషన్ వచ్చిన తరువాత ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయడం సాధ్యపడదు. ఈ క్రమంలో గత వారంపది రోజులుగా అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల్లో వేగం పెంచారు. ముఖ్యమంత్రి కెసిఆర్ మంత్రులు, ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేయడంతో నియోజకవర్గాల్లో వారు అదే పనిగా తిరుగుతున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా జరగబోయే ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది.

2లో..



### కంగారు పడుతున్న..

# కాంగ్రెస్, కమలం..?

- అభివృద్ధిపథంలో దూసుకు వెళుతున్న బిఆర్ఎస్
- తరుముకొస్తున్న ఎన్నికల సమయం
- అధికార పార్టీకి కళ్లెం వేయలేని స్థితిలో ప్రతిపక్షాలు
- సర్వేలు నిర్వహించుకుంటున్న రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు నిర్వహిస్తామని ఎన్నికల సంఘం తేల్చి చెప్పడంతో మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్, కమలం పార్టీలు కంగారులో పడ్డాయి. మునుగోడులో గత ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తూ రాష్ట్ర రాజకీయాలలో సంచలనం సృష్టించడంలో పేరుగాంచిన వ్యక్తిగా నిలిచారు. మునుగోడు గోడును అధికార పార్టీ పట్టించుకోవడం లేదని మునుగోడుకు నిధులు కేటాయించడంలేదనే నెపంతో అధికార పార్టీని రాష్ట్రంలో గద్దె దించాలని ఉద్దేశ్యంతో కాంగ్రెస్ పార్టీ ఎమె మ్మెల్యే పదవికి రాజీనామా చేసి అమిత్ షా సమక్షంలో కమలం పార్టీలో చేరి మునుగోడు ఉప ఎన్నికలలో అధికార పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి చేతిలో ఓటమి పాలైన విషయం విదితమే. ఆనాటి నుండి నేటి వరకు బిజెపిలోనే కొనసాగుతూ కార్యకర్తలకు, పార్టీకి అండగా ఉంటూ కాపాడుతు వస్తున్నారు.

వివరాలు 2లో..



### రామన్నపేట, నకిరేకల్‌లో మంత్రి హరీష్‌రావు పర్యటన

ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ:

రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి రూ.15కోట్లతో అభివృద్ధి చేసి అందుబాటులోకి తెస్తామని ఆర్థిక ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. శుక్రవారం రామన్నపేటలో 50పడకల ప్రభుత్వాసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన రెండున్న కోట్లతో చెన్నకేశవ ఆలయ నిర్మాణం ఎస్టిఓ కార్యాలయం ప్రారంభించారు. మరియు నకిరేకల్ నియోజకవర్గంలోని రూ.101కోట్లతో నిర్మించనున్న అయిటిపాముల లిఫ్ట్ పనులకు శంకుస్థాపన చేసిన హరీష్‌రావు విద్యుత్ శాఖమంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి నకిరేకల్‌రూ.5.70కోట్లతో నిర్మించనున్న డిగ్రీ కళాశాల భవన నిర్మాణం పనులు శంకుస్థాపన ఎస్‌టిఓ కార్యాలయం భవనం లైబ్రరీ బిల్డింగ్ ప్రారంభించారు.

8లో...

### పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కెసిఆర్ : మంత్రి సత్యవతి రాథోడ్



2లో...

దేవరకొండ,29సెప్టెంబర్,ప్రభాతవార్త: పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ఏకైక సిఎం కెసిఆర్ అని రాష్ట్ర గిరిజన స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ పేర్కొన్నారు.

### రేపటితో ముగియనున్న

# 2వేల నోట్ల గడువు

15లో...

### వైరల్ ఫీవర్స్, డెంగ్యూ జ్వరాలపై డాక్టర్లు అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్



9లో...

## బాలుని కిడ్నాప్

# కలకలం

కారులో వచ్చి 12ఏళ్ల బాలుని ఎత్తుకెళ్లిన గుర్తు తెలియని దుండగులు



2లో...

# అభివృద్ధి పనులు వేగవంతం

మొదటి పేజీ తరువాయి

వరుసగా మూడోసారి అధికారం హస్తగతం చేసుకొని హ్యాట్రిక్ సాధించే దిశగా అడుగులు వేస్తుంది. అభివృద్ధి మంత్రంతో ప్రజల ముందుకు వెళ్లి అధికారంలోకి వచ్చేందుకు ఇప్పటి నుంచే ప్రయత్నాలు ప్రారంభించింది. ప్రవేశపెట్టి అమలు చేసిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులను ప్రజలు ఆదరిస్తారనే గట్టి విశ్వాసంతో అధికార పార్టీ నేతలు ఉన్నారు. ఈ నేపథ్యంలోనే అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసి పెద్దఎత్తున ప్రచారం నిర్వహిస్తున్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రితన్నీరు హరీష్‌రావు గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యావతి రాథోడ్, విద్యుత్‌శాఖమాత్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డిలు శుక్రవారం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. గత దశాబ్దకాలంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం చేసిన కృషిని వివరించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 మంది ఎమ్మెల్యేలు అధికార పార్టీకి చెందిన వారు కావడంతో పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయించి అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నారు. గృహలక్ష్మి, దళితబంధు, బిసి లలో 14 కులాలకు ఆర్థిక సహాయం తదితర పథకాలపై దృష్టి పెట్టి విస్తృతృత ప్రచారం చేస్తున్నారు. అభివృద్ధి పనులే ప్రచార అస్త్రంగా ఉపయోగించుకుంటున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర మంత్రులు హరీష్‌రావు, సత్యవతిరాథోడ్, జగదీష్‌రెడ్డిలు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సుడిగాలి పర్యటన చేశారు. యాదాద్రి జిల్లా రామన్నపేటలో సబ్‌ట్రేజరి కార్యాలయాన్ని మంత్రి హరీష్‌రావు ప్రారంభించారు. అదే విధంగా 50 పడకల ఆస్పత్రి భవన నిర్మాణ పనులను, చెన్నకేశవస్వామి ఆలయ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండలం చెర్వుఅన్నారం సమీపంలో అయిటిపాముల ఎత్తిపోతల పథకం పలనుకు శంకుస్థాపన చేశారు. నకిరేకల్‌లో గ్రంథాలయ భవనాన్ని, సబ్‌ట్రేజరి కార్యాలయాన్ని ప్రారంభించారు. నకిరేకల్‌లో డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులను ప్రారంభించి అనంతరం మినీ స్టేడియంలోజరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం గత పదేండ్లలో గణనీయమైన అభివృద్ధి చేసి చూపించిందని దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజవర్గం జాజిరెడ్డిగూడెంలో ఫంక్షన్‌హాల్‌ను ప్రారంభించారు. సబ్‌మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన విద్యాసాగర్‌రావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం అర్వపల్లి యోగానందస్వామిదేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ చరిత్రను అడిగి తెలుసుకున్నారు. తుంగతుర్తిలో ఆర్‌అండ్‌బి రోడ్లు, వంతెనెల నిర్మాణ పనులకు, వంద పడకల ఆస్పత్రి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. తుంగతుర్తిలో జరిగిన బహిరంగసభలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర గిరిజనశాఖ మంత్రి సత్యవతిరాథోడ్‌కేశ్యతండాలో బిటి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. కొండమల్లేపల్లిలో నిర్మించిన తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాల భవనాన్ని ప్రారంభించి అదనపు గదులు, గార్మెంటరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. దేవరకొండ మండలం పెంచికలపహాడ్ వైటిసి భవనాన్ని ప్రారంభించారు. అదే విధంగా దేవరకొండ సాయిబాబా దేవాలయం వద్ద బిటి రోడ్డు నిర్మాణ పనులు, గిరిజన భవనాన్ని ప్రారంభించారు. మిర్యాలగూడ నియోజకవర్గం దామరచర్ల మండలం గాంధీనగర్‌లో బిటి రోడ్డు నిర్మాణ పనులకు, తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల భవనానికి శంకుస్థాపన చేశారు. అదే విధంగా అడవిదేవులపల్లి మండలంలోని పలు గ్రామాల్లో బిటి రోడ్డు నిర్మాణ పనులను మంత్రి సత్యవతిరాథోడ్ ప్రారంభించారు. ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిదులు, మంత్రులకు ఘనస్వాగతం పలికారు. భారీ ఊరేగింపు నిర్వహించారు. బహిరంగసభల్లో పాల్గొని మాట్లాడారు. మంత్రుల పర్యటన ఆయా నియోజకవర్గాల్లో పార్టీ శ్రేణుల్లో జోష్ నింపింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాలు విజయవంతానికి ఎమ్మెల్యేలు, అధికారులు ఎంతగానో కృషి చేశారు.

# కంగారు పడుతున్న .. కాంగ్రెస్, కమలం..?

మొదటి పేజీ తరువాయి

మునుగోడులో కాంగ్రెస్ పార్టీ తనదైన శైలిలో గత ఐదు పర్యాయాలుగా ఎమ్మెల్యేగా, ఎంపిగా దివంగత పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి గతంలో ప్రాతినిధ్యం వహిస్తూ మరణించారు. ఆయన కుమార్తె పాల్వాయి స్రవంతి రెడ్డి రెండుసార్లు కాంగ్రెస్ పార్టీ బరిలో ఉండి ఓటమిపాలయ్యారు. మునుగోడు ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరపున టికెట్ ఆశించిన చల్లమల్ల కృష్ణారెడ్డి మునుగోడులో పట్టు సాధించాలని ప్రజా చైతన్య పాదయాత్ర పేరుతో ప్రజల ముందుకు వచ్చారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ నాయకుడు పున్న కైలాష్‌నేత కూడా మునుగోడు టికెట్ ఆశిస్తున్నారు. మునుగోడు టికెట్ నాదంటూ నాదని ఎవరి ప్రయత్నం వాళ్లు చేసుకుంటూ నియోజకవర్గంలో గ్రామ, మండల కమిటీలను ఏర్పాటు చేసుకున్నారు. ఎన్నికల సమయం తరుముకొస్తున్న తరుణంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కమ్యూనిస్టులతో పొత్త పెట్టుకోవాలని ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. కమ్యూనిస్టులతో పొత్తు పెట్టుకుంటే మునుగోడు టికెట్ కమ్యూనిస్ట్‌లకేనని బలంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందుకే చల్లమల్ల కృష్ణారెడ్డి ప్రజా చైతన్య పాదయాత్ర మద్యలోనే ఆపివేశారని పలువురు రాజకీయంగా అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుత అధికార పార్టీ ఎమ్మెల్యే కూసుకంట్ల ప్రభాకర్‌రెడ్డి సారథ్యంలో మునుగోడు అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని చెప్పుకోవచ్చు. ఉప ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ అవసరం ఉన్నచోట నిధులను మంజూరు చేయిస్తూ వేల కోట్ల రూపాయలు వెచ్చించి త్వరలోనే జిల్లా, ఇతర మంత్రులతో వివిధ పథకాల శంకుస్థాపనలకు సిద్ధమవుతూ ఎన్నికల ప్రచారంలో ముందు అడుగు వేస్తున్నామని బిఆర్ఎస్ శ్రేణులు ఆనందహేళలో ఉన్నారు. ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి, అధికార పార్టీకి కళ్లెం వేయాలంటే కమలంతో అయ్యేనా..? లేక కాంగ్రెస్ పార్టీతో సాధ్యమా అనే సందిగ్ధంలో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పడ్డారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థిగా బిజెపి పార్టీ దరఖాస్తు సమర్పించ లేదని ఆరోపణలున్నాయి. అధికార పార్టీ ఎత్తులను చిత్తు చేసి గెలవాలనే ఆలోచనతో రహస్యంగా రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ తరపున సర్వేలు చేయించు కుంటున్నారని మండలంలో చర్చలు కొనసాగుతున్నాయి. ఇది ఇలా ఉండగా రాజగోపాల్‌రెడ్డి అనుచరులు కాంగ్రెస పార్టీలోకి వెళితేనే గెలవగలమని బహిరంగంగానే ఆయనతో చర్చించినట్లు తెలుస్తోంది. ఏదేమైనా మునుగోడు అధికార పార్టీకి కళ్లెం వేసే శక్తి కాంగ్రెస్, కమలం పార్టీలకు ఉందా..? అనేది వేచిచూడాల్సిందేనని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కెసిఆర్ : మంత్రి సత్యవతి రాథోడ్

మొదటి పేజీ తరువాయి



శుక్రవారం దేవరకొండ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలకు విచ్చేసిన ఆమెకు స్థానిక ఎమ్మెల్యే,బిఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షలు రామావత్ రవీంద్రకుమార్ ప్రజా ప్రతినిధులతో కలిసి పుష్పగుచ్ఛంతో కొండమల్లేపల్లిలో స్వాగతం పలికారు. మంత్రి ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌తో కలిసి దేవరకొండలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం గిరిజన భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం గిరిజనులకు ఒక స్వర్ణ యుగం అన్నారు. ఆడపిల్ల పుడితే గిరిజనులు పెళ్లిల్లు చేయలేక,పోషించలేక అమ్ముకునేవారని కెసిఆర్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మితో భరోసా కల్పించి ఆదుకుంటుందన్నారు. రైతుబంధు, రైతుభీమా,24గంటల ఉచిత విద్యుత్ తదితర పథకాలతో దేశంలో తెలంగాణ రాష్ట్ర ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రభుత్వ ప్రతి ఒక్క వర్గానికి సంబందించి వారి ఆర్థిక సాధికారతకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ తన నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని ప్రసంశించారు. ఆయన మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారని, నియోజకవర్గ అభివృద్ధి వారితోనే సాధ్యమని,మరోసారి అత్యధిక మెజార్టీతో గెలపించాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అభ్యర్థన మేరకు గిరిజన భవనానికి అదనంగా మరో కోటి రూపాయలు, కొండమల్లేపల్లిలో గిరిజన భవనం,అదేవిదంగా చింతపల్లి మండలంలో ఐసిడిఎస్ కార్యాలయం మంజూరుచేస్తున్నట్లు ప్రకటించారు. దేవరకొండ నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేసుకునేలా అండగాఉంటానని మంత్రి సత్యవతి రాథోడ్ హామి ఇచ్చారు. అనంతరం వివిద పార్టీలకు చెందిన పలువురు మంత్రి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబి కండువాలు కప్పి మంత్రి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వివిద మండలాలల జడ్పీటిసిలు, ఎంపిపిలు, మండల పార్టీ అధ్యక్షులు, పిఏసిఎస్ చైర్మన్‌లు, సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



# బాలుని కిడ్నాప్ కలకలం

-కారులో వచ్చి 12ఏళ్ల బాలుని ఎత్తుకెళ్లిన గుర్తు తెలియని దుండగులు



**మిర్యాలగూడ క్రైం,సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :** దామరచర్ల మండల కేంద్రంలోని శుక్రవారం బాలుని కిడ్నాప్ కలకలం సృష్టించింది. బాలుడు కుటుంబ సభ్యుల కథనం మేరకు శుక్రవారం తెల్లవారుజామున 6గంటల సమయంలో కారులో వచ్చిన నలుగురు గుర్తు తెలియని దుండగులు ఇంటి బయట అడుకుంటున్న 12 ఏళ్ల అప్పనబోయిన రోహిత్‌ను కారు వద్దకు పిలిచి ఏదో సమాచారం కోసం అరా తీస్తున్నట్లు నటిస్తూ ఒక్కసారిగా కారులోకి గుంజుకొని ఎత్తుకెళ్లారు. మిర్యాలగూడ పట్టణంలోని ఈదులగూడ సమీపంలో టీ తాగేందుకు నిందితులు కిందికి దిగి మాట్లాడుతుండగా బాలుడు కారులోంచి దూకి పరుగు తీశారు. దుండగులు కొద్దదూరం అతన్ని తరిమినప్పటికీ జనాలు గుమి కూడడంతో అక్కడి నుంచి కారుతో ఉడాయించారని తెలిపారు. స్థానికులను చిరునామా అడుగుతూ మిర్యాలగూడ బస్టాండ్‌కు చేరుకున్న బాలుడు ఏడుస్తూ కనిపించడంతో ప్రయాణికుడొకరు అరా తీస్తే తన ఫోన్ ఇవ్వడంతో కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి పరిస్థితి వివరించడంతో అప్పటికే బాలుడు కోసం వెతుకున్న కుటుంబ సభ్యులు బస్టాండ్‌కు చేరుకొని బాలుడిని క్షేమంగా ఇంటికి తీసుకెళ్లారు. ఒక్కగానొక్క కొడుకు దుండగుల భారీ నుండి తప్పించుకురావడంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. జరిగిన ఉదాంతంపై కన్నీరు మున్నీరుగా విలపించారు. కిడ్నాప్‌పై వాడపల్లి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని సిసి కెమెరాల అదారంగా దర్యాప్తు చేస్తున్నారు.

# సెక్టార్ అధికారులు సిద్దంగా ఉండాలి : కలెక్టర్



**ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ:** ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించేందుకు సెక్టార్ అధికారులు సిద్దంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఉదయాదిత్యభవన్‌లో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, సెక్టార్ అధికారులతో సమావేవం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాగార్జునసాగర్, దేవరకొండ,మునుగోడు, నల్లగొండ, నకిరేకల్, మిర్యాలగూడ నియోజకవర్గాలలో పోలింగ్ స్టేషన్‌లలో కనీస సౌకర్యాలు వారిగా అడిగి తెలుసుకున్నారు. సెక్టార్ అధికారులు రిటర్నింగ్ అధికారికి ఎన్నికల నిర్వహణను పూర్తిగా సహకరించాలన్నారు. ఏ దశలోను ఎన్నికల విధులతో అలసత్వం వహించరాదన్నారు. డిండిలో ఒక పోలీస్ స్టేషన్‌లో బిల్డింగ్, ఫర్నీచర్,డోర్స్ మరమ్మతులు చేయవలసి ఉందని సెక్టార్ అధికారి కలెక్టర్ దృష్టికి తెచ్చారు. వెంటనే స్పందించిన కలెక్టర్ సంబంధిత పిఆర్ ఇంజనీర్‌కి తగిన బడ్జెట్ కేటాయిస్తామని వెంటనే మరమ్మతులు చేయాలని కోరారు. ఈవిఎంల నిర్వహణపై సెక్టార్ అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగామన కలిగించారు. సెక్టార్ అధికారుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో ఆర్డీఓ చెన్నయ్య, ఎస్‌డిసి యూనిట్ 2 దామోదర్, కలెక్టర్ కార్యాలయ సూపరింటెండెంట్ కృష్ణమూర్తి, ఎన్నికల డిటి విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# రైతు వేదిక భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నోముల భగత్

*నిడమనూరు, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త*

మండల పరిధిలోని ఊట్కూరు గ్రామంలో రూ. 22 లక్షల వ్యయంతో నిర్మించిన రైతు వేదిక కార్యాలయ భవనాన్ని శుక్రవారం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటూ రైతు సంక్షేమ ప్రభుత్వంగా వ్యవహరిస్తుందన్నారు. రైతులు రైతు వేదిక కార్యాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఎంపిపి బొల్లం జయమ్మ, జడ్పీటీసి నందికొండ రామేశ్వరి, నిడమనూరు, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్లు మర్ల చంద్రారెడ్డి, జివ్వాజి వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చేకూరి హనుమంతరావు, మండల పార్టీ అధ్యక్షుడు తాటి సత్యపాల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మెరుగు రామలింగయ్య, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పోలే డేవిడ్, ఆర్ఎస్ఎస్ జిల్లా డైరెక్టర్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లచ్చయ్య, దేవాలయ చైర్మన్ మేరెడ్డి వెంకటరమణ, సీనియర్ నాయకులు సత్యనారాయణరెడ్డి, సర్పంచ్‌లు జానయ్య, రాంబాబు, కేశ శంకర్, మండల



ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆలంపల్లి నరేష్, స్థానిక సర్పంచ్ నర్సింగ్ విజయ్ కుమార్, మారె క్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింగ్ లచ్చయ్యగౌడ్, ఎంపిటిసి రాధ నరేందర్, బొల్లేపల్లి వెంకటేశం, సత్యనారాయణరెడ్డి, ఆదిమల్ల భాస్కర్, నూనె ఉపేందర్, వార్డు సభ్యులు ఎలిజాల సైదయ్య, మద్దెల శేఖర్, బత్తిని పుష్పలత, నర్సింగ్ వెంకటయ్య, నాటు సతీష్, మండల సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి ప్రధాన కార్యదర్శి కురిమిటి నర్సింహ, గ్రామ సోషల్ మీడియా అధ్యక్షుడు ఎలిజాల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో నిరసన చేపట్టవద్దనడం బాధాకరం: ముvva అరుణ్‌కుమార్

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 29:*



చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా తెలంగాణలో నిరసన చేపట్టిన చంద్రబాబు అభిమానులు, ఐటీ ఉద్యోగస్తులు నిరసన కార్యక్రమాలు చేపట్టవద్దని ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ అనడం బాధాకరమని టీడీపీ సాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మువ్వా అరుణ్‌కుమార్ అన్నారు. టీటీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ పిలుపుమేరకు శుక్రవారం హాలియాలో విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తెలుగు ప్రజలందరూ, వివిధ రాష్ట్రాల్లోని మేదావులందరూ ముక్తకంఠంతో నిరసిస్తుంటే మీకు వచ్చిన బాధ ఏమిటో అర్థం కావడం లేదన్నారు. కవిత మద్యం కుంభకోణంలో ఇరికితే మీ ఎమ్మెల్యేలు, మంత్రులు, నాయకులు డిల్లీలో ఎందుకు ధర్నా చేశారాన్నారు. 16 నెలలు జైల్లో ఉండి వచ్చిన జగన్‌కు, మీకు మధ్య గల చీకటి కుంభకోణం ఎమిటో తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఉడుతూరి నర్సింహారెడ్డి, మంద తిరుపతయ్య, పాతనబోయిన సైదయ్య, సీనియర్ నాయకులు కర్ణ రమనారెడ్డి, వేముల రామస్వామి , ముజ్జా రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆఫ్కాట్ సాధించిన గురుకుల విద్యార్థిని

*బీబీనగర్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త*



దేశ వ్యాప్తంగా ఎంతో పోటీ ఉండేటువంటి ప్రతిష్టాత్మకమైన జాతీయ స్థాయిలో నిర్వహించే ఎయిర్ ఫోర్స్ కామన్ అడ్మిషన్ టెస్టును బీబీనగర్ సమీపంలోని తెంగాణ సాంఘిక సంక్షేమ సైనిక మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినీ ఎం.సౌమ్య ఛేదించారు. ఈ సందర్భంగా గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి నవీన్ నికోలస్ మాట్లాడుతూ విద్యార్థినీ ఆమె లక్ష్య సాధనలో తోడ్పాటు అందించిన డైరెక్టర్ రాఖీ చౌమాన్‌ని ప్రిన్సిపాల్ డా॥ రామక పాండురంగ శర్మను, ఉపాధ్యాయుల బృందాన్ని అభినందించారు. ఈ విషయాన్ని విలేకర్లతో మాట్లాడుతూ కళాశాల ప్రిన్సిపల్ ఎం.సౌమ్య ఆఫ్కాట్ ఛేదించి సర్వీస్ సెలక్షన్ బోర్డు అయిదు విడతల ఇంటర్వ్యూకు ఎంపిక కాగా, సిహెచ్.తేజస్వి, డి.సుజితలు నేషనల్ కెడెట్ క్రాఫ్స్‌లో సి సర్టిఫికేట్ పొంది ఎస్సెస్సీకి ఎంపికయ్యారని తెలిపారు.

## ఆయుష్మాన్ భవ సేవలను సద్వినియోగం చేసుకోవాలి : మున్సిపల్ చైర్మన్ రాజు

*చౌటుప్పల్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త*



ఆయుష్మాన్ భవ సేవలను స్థానిక కమ్యూనిటి హెల్త్ సెంటర్‌లో వారం రోజుల పాటు నిర్వహించే ఆరోగ్య మేళను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు పేర్కొన్నారు. శుక్రవారం శిబిరాన్ని ఆయన ప్రారంబించి వైద్య సేవలు చేయించుకుని మాట్లాడుతూ వైద్యం కోసం వస్తున్న ప్రజలను పలకరించి వాళ్లకి ఆరోగ్య పరంగా ఎలాంటి సమస్యలు లేకుండా వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. నల్లగొండ నుంచి జనరల్, చెవి, ముక్కు, గొంతు, మానసిక, చర్మ, ఆర్థో అన్ని విభాగాల్లో నిష్ణాతులైన ప్రత్యేక వైద్య బృందంచే వైద్య పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. వారం రోజుల పాటు అందుబాటులో ఉండే వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌సి వైద్యాధికారి డా॥అలివేలు, డా॥సుమన్ కల్యాణ్, డా॥కామేశ్వర్, సృజ, పార్థసారధి, శివకుమార్, అపర్ణ నవమి, వివేక్, గీతా తదితరులున్నారు.

## అథ్లెటిక్ ఛాంపియన్ షిప్‌కు అకాంక్ష విద్యార్థి ఎంపిక

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 29:*



ఈనెల 29 నుంచి కరీంనగర్‌లో ప్రారంభయ్యే 9వ తెలంగాణ సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్ ఛాంఫియన్ షిప్‌కు హాలియా మున్సిపాలిటీలోని అకాంక్ష పాఠశాలకు చెందిన కె.నిఖిల్‌కుమార్ ఎంపికయ్యాడు. ఈసంద ర్భంగా శుక్రవారం ఎంపికైన విద్యార్థిని వ్యాయామ ఉపాధ్యాయులు అవుల చంద్రశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోదాల రవీందర్, కరస్పాం డెంట్ మేడేపల్లి మోహన్‌రావు, డైరెక్టర్ ఉన్నం శ్రీనుబాబు, ఉపాధ్యాయులు అభినందించారు.

## నకిరేకల్ అభివృద్ధికి అండగా తెలంగాణ ప్రభుత్వం

**రూ.100కోట్లతో అయిటిపాముల ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభం**

**హాజరైన మంత్రులు హరీష్‌రావు, జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి**

*కట్టంగూర్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు సారథ్యంలో పేద ప్రజల కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు తెలిపారు. శుక్రవారం రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు,రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జి.జగదీశ్‌రెడ్డితో కలిసి కట్టంగూరు మండలం చెరువు అన్నారం గ్రామం వద్ద అయిటి పాముల ఎత్తిపోతల పథకం పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రులు హరీష్‌రావు, జగదీష్ రెడ్డిలు మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రైతుబంధు, రైతు బీమా, కేసీఆర్ వచ్చినాకనే మిషన్ భగీరథ, 24 గంటల్లో విద్యుత్తు, పంటలకు సాగుకు నీటిని అందిస్తున్నామన్నారు. రైతులు పండించిన పంటలను ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు అండగా ఉంటుందని, కేసీఆర్ ప్రభుత్వం కొరత లేకుండా ఎరువులు అందించిమన్నారు. భారతదేశంలోనే అత్యధిక ధాన్యం పండిస్తున్నది తెలంగాణ అయితే, తెలంగాణలోని ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అత్యధిక ధాన్యాన్ని పండిస్తున్నామన్నారు. ఇవేగాక కళ్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్, గురుకుల పాఠశాలలు, కళాశాలలు, పింఛన్లు, ఇలా సంక్షేమ పథకం అందని ఇల్లు లేదంటే అతిశయోక్తి కాదన్నారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా ఇక్కడి రైతుల కోరిక అయినా ఐటిపాముల ఎత్తిపోతల పథకం అన్నారు. కడపర్తి, తదితర గ్రామాల రైతులు పంటలు, తోటలు ఎండిపోతున్నాయి అని ఆవేదన చెందారని తెలిపారు. మంచి రైతాంగము, భూములు ఉన్నాయి. నీళ్లు ఇస్తే ఆ ప్రాంతంలో బంగారం పండిస్తారని సీఎం వివరించగా వెంటనే 100 కోట్ల రూపాయలు మంజూరు చేశారన్నారు. 24 గంటలు విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. 60 సంవత్సరాలుగా వెనుకబడిన నకిరేకల్ నియోజకవర్గం సీఎం కేసీఆర్ వచ్చినాక నకిరేకల్ నియోజకవర్గ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు. శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర మంత్రుల సహకారం నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి జరిగేలా కృషి చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, జిల్లా కలెక్టర్ కర్ణన్, ఎస్పీ అపూర్వరావు, రాష్ట్ర షిప్స్ అండ్ గోట్స్ డెవలప్ మెంట్ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజు, నల్లగొండ, భువనగిరి జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ఎలిమినేటి సందీప్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి, ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, మండల పార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 29:*



హాలియా పురపాలక సంఘం అధ్వర్యంలో హాలియాలోని హాలియా పబ్లిక్ స్కూల్‌లో స్వచ్ఛత హైసేవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు స్వచ్ఛత యొక్క ప్రతిజ్ఞ గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులలో స్వచ్ఛత పట్ల సమాజంలో వారి పాత్రను తెలియజేశారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ కమీషనర్ వీరారెడ్డి, ఎన్వారాల్మెంట్ ఇంజనీర్ రవికుమార్, పాఠశాల కరస్పాండెంట్ మోహన్‌రావు, డైరెక్టర్ శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ గోపినాయర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుడిని దర్శించుకున్న కాంగ్రెస్ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 29:*



గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హాలియా మున్సిపాలిటీలోని 9వ వార్డులో ఎస్సీ కాలనీ యూత్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద హాలియా మున్సిపాలిటీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం విగ్రహాదాత అయిన చంద్రారెడ్డిని కమిటీ నిర్వహాకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తక్కెళ్లపల్లి సైదులు, సింగారపు కోటేష్, యడవల్లి రంజిత్, తక్కెళ్లపల్లి రవి, కమిటీ చైర్మన్ మహేష్, హనుమంతు, కొమ్ము శంకర్, రాము, శివ, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రిజర్వేషన్‌లు వెంటనే అమలు చేయాలి

మునగాల, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:
మహిళా రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని జీపు జాత ప్రచారంలో భాగంగా శుక్రవారం మునగాలలో మాట్లాడుతున్న రాష్ట్ర మహిళా సంఘ కార్యదర్శి మల్లు లక్ష్మీ మాట్లాడుతూ చట్టసభలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ఆమోదం పొందినప్పటికీ ఈ రిజర్వేషన్లు 2024 లో జరిగే ఎన్నికల్లో అమలు జరుప బమని చెప్పటం మహిళలను మోసం చేయడమే చెప్పినారు ఇది కేవలం రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వాలు ఆడుతున్న నాటకాలని విమర్శించారు. కొత్తగా రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు చేసుకున్న అర్హులైన పేద ప్రజలందరికీ వెంటనే రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ప్రజా సమస్యల అన్నింటిపై అక్టోబర్ 5వ తారీఖున డిల్లీలో జరుగు మహా ప్రదర్శన జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిలా సంఘ కార్యదర్శి మేకనబోయిన సైదమ్మ, ఎం జ్యోతి జై.



విజయలక్ష్మీ, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొప్పుల రజిత రైతు, సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవవరం వెంకటరెడ్డి, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి గడ్డం వినోద్, మహిళలు పాల్గొన్నారు.

## నీరా కేఫ్ బిడ్డింగ్‌ను ఉపసంహరించుకోవాలి

నడిగూడెం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త
నీరా కేఫ్ బిడ్డింగ్‌లను వెంటనే ఉపసంహరించి టాడీ కార్పోరేషన్ ద్వారా ప్రభుత్వమే నిర్వహించాలని కల్లుగీతకార్మిక సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు. స్థానికంగా ఆయన మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల సంఘం, ఇతర సంఘాలు సంవత్సరాలుగా చేసిన పోరాట ఫలితంగా 2019లో తెలంగాణ ప్రభుత్వం నీరా పాలసీ తీసుకొచ్చిందని జిఒ నెం.116 విడుదల చేసిందన్నారు. గౌడ, ఈడిగ కులాల వారు మాత్రమే నీరా తీయాలని సేకరణ అమ్మకాలు చేయాలని నిబంధనలు తీసుకొచ్చారన్నారు. 25 కోట్లు నీరా కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి నెక్లెస్ రోడ్డులో నీరా కేఫ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రంగారెడ్డి జిల్లా ముద్ది, చారుగొండ, నాగిళ్ల గ్రామాల నుంచి ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా నీరా సేకరణ జరుగు తుందన్నారు. ప్రారంభంలో నీరా కేఫ్‌లు అమ్మకాలు బాగా జరిగినట్లు వర్షాకాలం కావడంతో కొంత మేరకు అమ్మకాలు తగ్గాయన్నారు. ఎక్కువ సెంటర్లలో అమ్మితే అమ్మకాలు పెరిగే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభంలో నిర్వహణ టూరిజం శాఖకు అప్పగించిందన్నారు. టాడీ కార్పోరేషన్ ద్వారానే నడపాలన్నారు. ప్రభుత్వం నీరా కేఫ్ నిర్వహణకు టూరిజం శాఖ నుంచి బిడ్డింగ్‌కు టెండర్లను ప్రకటించడం శోచనీయమన్నారు. టెండర్ల ప్రక్రియను నిలుపుదల చేయకపోతే ఉద్యమిస్తామన్నారు. ప్రైవేట్ సంస్థలు లాభాల కోసం పని చేస్తున్నాయని టాడీ కార్పోరేషన్ ద్వారా అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## ఉద్యమకారులకు ప్రాతినిధ్యం కల్పించాలి

కోదాడ రూరల్ ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో మలిదశ తెలంగాణ ఉద్యమకారులకు 50 శాతం కేటాయించడంతోపాటు రాజకీయ పదవులు చట్టసభలలో ప్రాతినిధ్యం కల్పించాలని ఓయూ జేఏసీ చైర్మన్ కందుల మధు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో జరిగిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కోదాడలో అక్టోబరన 1వ తేదీన నిర్వహించే గద్దర్ అన్న యాదిలో తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనం, ఆత్మగౌరవానికి ఊతమివ్వాలని ఓయూ జేఏసీ అధ్యక్షులు డాక్టర్ కందుల మధు, ఓయూ స్టూడెంట్స్ అధ్యక్షులు ఎన్ఎం శ్రీకాంత్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ పథకాల్లో 50 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించే రాజకీయపక్షాలకే తమ మద్దతు ఉంటుందని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో కాలికి గజ కట్టి ఊరువూరు తిరిగి పోలీసుల లాఠీల దెబ్బలు తిని తెలంగాణ ఉద్యమాన్ని తన మాట పాట ఆటతో ఉవ్వెఎత్తున ఎగిసే పడేలా చేసిన గద్దర్ అన్న పోరాట స్ఫూర్తిని సంస్మరణ సభలో యాది చేసుకుందామన్నారు. సభకు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల కో ఆర్డినేటర్ పోలంపల్లి బాబు, అనంతగిరి మండల కోఆర్డినేటర్ రేపాకుల నరేష్, చిలుకూరు మండల కోఆర్డినేటర్ సురేష్, పోలంపల్లి సైదులు, బాలెబోయిన ఉపంఏదర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టుపై భగ్గుమన్న టీడీపీ శ్రేణులు

కోదాడ రూరల్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా కోదాడ పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రైతుల సహకారంతో పట్టణంలో భారీగా ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం పట్టణంలోని విష్ణురామ్ థియేటర్ నుండి ఆంజనేయస్వామి గుడి వరకు మెయిన్ రోడ్డు ద్వారా ట్రాక్టర్‌ల ప్రదర్శన నిర్వహించారు. ఏపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినదించారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నల్గొండ పార్లమెంట్ అధ్యక్షుడు కసిరెడ్డి శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ .. సైకో మనస్తత్వం ఉన్న జగన్, చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేశాడని, ప్రపంచం దృష్టిలో ఆంధ్రప్రదేశ్ చులకనకు గురైందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఇంచార్జ్ ఒరుగంటి ప్రభాకర్, నల్గొండ పార్లమెంటరీ పార్టీ ప్రధాన కార్యదర్శి హుజూర్‌నగర్ ఇంచార్జ మండల వెంకటేశ్వరరావు, కోదాడ పట్టణ అధ్యక్షుడు జనపనేని కృష్ణారావు, వేమూరి సురేష్, నాయకులు సాతులూరి గురవయ్య, దొంతగాని శ్రీనివాసరావు, ఎర్ర జగదీష్, బండ్ల రమేష్, కోటయ్యగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, వివేక్ చింతల యాదయ్య, హరి తదితరులు పాల్గొన్నారు.

## పైకప్పు కూలిన ఇంటిని పరిశీలించిన తహసిల్దార్

అనంతగిరి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :
అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలో మూడు వార్డులో పైకప్పు కూలిన కొలిచనం లక్ష్మీనారాయణ, ఇంటిని కోదాల ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, ఆర్డీవో సూర్యనారాణరావుతో కలిసి శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఇంటి కుటుంబసభ్యులతో మాట్లాడారు. తప్పనిసరిగా గృహలక్షిమ పథకం మంజూరు అయ్యేలా చూస్తామని, హామీ ఇచ్చారు. ఎట్టి పరిస్థితులను కూలిన ఇంటి గదిలో మాత్రం ఉండవద్దని తక్షణమే ఖాళీ చేసి వేరే ఇంటికి వెళ్ళాలని ఆదేశించారు. ఆయన వెంట ఆర్.ఐ జానీపాషా ఉన్నారు.



## కోదాడ వార్త



## స్వాతంత్ర సమరయోధుల ఇండ్ల ఆవరణ నుండి మట్టి సేకరణ

మునగాల, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:




మన తెలంగాణ మునగాల మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రానికి చెందిన స్వాతంత్ర సమరయోదుల చిల్లంచర్ల రఘునాథం సతీమణి వరలక్ష్మీ చేతులమీదుగా అమృత కలశ ద్వారా శుక్రవారం తపాలా శాఖ ఆధ్వర్యంలో మట్టిని సేకరించారు. ఈ సందర్భంగా హుజూర్‌నగర్ డివిజన్ ఐపీఓ సందీప్ మాట్లాడుతూ మన దేశం మన మట్టి గురించి క్లుప్తంగా వివరించారు. అంతకుముందు న్యూ ప్రజ్ఞా పాఠశాలకు చెందిన విద్యార్థులతో మండల కేంద్రంలో జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామానికి చెందిన ఉప్పుల గునమ్మ అర్వపల్లి లక్ష్మీనర్స మ్మ చేతుల మీదుగా మట్టిని సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎంఓలు మథిన్ కోటయ్య, దివ్య నాగయ్య, సత్యనారాయణ, చిలంకర్ల ప్రభాకర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు

నడిగూడెం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



ఆహార అభివృద్ధిలో భారతదేశం స్వయంసమృద్ధి చెందేందుకు స్వామి నాథన్ ఎంతో కృషి చేశారని వ్యవసాయరంగంలో విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చారని వరి, గోదుమ వంగడాలను సృష్టించి ఆహారఅభివృద్ధికి కృషి చేశారని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్య నారాయణ అన్నారు. మండలకేంద్రమైన నడిగూడెంలో శుక్రవారం స్వామి నాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వామినాథన్ కమిషన్ ఆధ్వర్యంలో వేసిన కమిటీ సూచించిన సిఫారసులను కేంద్ర ప్రభుత్వానికి విన్నవించినప్పటికీ నేటికీ అమలు కాలేదన్నారు. స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలుచేయాలని సత్యనారాయణ కోరారు. ఆయన మృతి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరన్న, తిరుమల్, వీరయ్య, దుర్గారావు, వెంకన్న, రామారావు, నర్స య్య, ప్రసాద్, లక్ష్మారెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం

మునగాల, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:



ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో అంతర్జాతీయ వృద్దుల దినోత్స వం సందర్భంగా జిల్లా ఐసీడీఎస్ఐ అదికారుల ఆదేశాల మేరకు ఆశ్రమంలో ఉన్న వృద్దులకు క్యారం చెస్, కుర్చీ తదితర ఆటలు నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వా హకులు నాగిరెడ్డి విజయమ్మ తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకురాలు విజయమ్మ మాట్లాడుతూ అంతర్జాతీయ వృద్దుల దినోత్స వ సందర్భంగా ఆశ్రమంలో ఉన్న వృద్దులు ఇలా తదితర ఆటలాడి మానసిక ఉల్లాసాన్ని పొందారని, ఆశ్రమంలో ఉన్న వృద్దులకు నిత్యం కాలక్షేపానికి తమకు వచ్చిన నచ్చిన ఆటలు ఆడుకుంటూ ప్రశాంతత జీవితం కొనసాగిస్తున్నారని, ఇలాంటి ఆటల ద్వారా వారు ఆశ్రమంలో ఉన్న సంగతి మర్చిపోయి తమ గృహాలలో ఉన్నట్లు బావిస్తున్నారని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి, సరస్వతి, పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడిలోకి శ్రీ రామకృష్ణ సాయి మందిర వినాయకుడు

రాజాపేట ప్రభాతవార్త:

వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో కొలువదీరిన గణనాథుడు నిత్యం విశేష పూజలతో పాటు, భజనలు అందుకున్న గణనాథుడు శుక్రవారం మహారాష్ట్రలోని పండరీపురం పుణ్యక్షేత్రం వద్ద చంద్రభాగ నదిలో నిమజ్జనం అయ్యారు. ముందుగా ఆర్యవైశ్య మహిళలు మంగళ హారతులతో ఊరేగింపుగా ఆలయం నుండి ప్రత్యేక భక్తి పాటలతో ప్రత్యేక వాహనంలో ఆర్యవైశ్యులు వినాయకుని తీసుకెళ్లి భక్తి శ్రద్ధలతో నిమజ్జనం చేశారు. అనంతరం వచ్చే ఏడాది విగ్రహ దాత బిజుగం నాగభూషణంకు ప్రస్తుత విగ్రహ దాత నంగునూరు సత్యనారాయణ కుటుంబం నుండి నంగునూరు రాజు సాంప్రదాయంగా పూలమాల వేశారు. అనంతరం పండరీపురంలో ఆలయాన్ని దర్శించుకుని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మార్త



జగదీశ్వర్, నాళ్ల శేఖర్, బెజుగం చంద్రశేఖర్, పెద్ది సంతోష్, నంగునూరు రాజు, గంగిశెట్టి రాజు, బెజుగం శ్రీనివాసులు, పుల్లూరి శ్రీనివాసులు, ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చ కులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు.

# అభ్యంతరాలను కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి తెలియజేయాలి

భువనగిరి ప్రభాతవార్త:

1974 తెలంగాణ జిల్లాల(రూపకల్పన) చట్టం(1947లోని 7వ చట్టం)లోని విభాగం-3లోని ఉప విభాగం-5 కింద నల్లగొండ జిల్లాలోని అమ్మనబోలు కొత్త రెవెన్యూ మండలంగా ఏర్పాటు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిందని, దానికనుగుణంగా జిల్లా గెజిట్‌లో నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నోటిఫికేషన్‌లో రామన్నపేట మండల పరిధిలోని మూడు గ్రామాలు అయిన సూరారం, బి.తుర్కపల్లి, కుంకుడుపాముల గ్రామాలు అమ్మనబోలు రెవెన్యూ మండల పరిధిలోకి చేర్చుటకై ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు. దానికి అనుగుణంగా కొత్త రెవెన్యూ మండల పరిధిలోని అన్ని వర్గాల నుండి సూచనలు, అభ్యంతరాలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి 15 రోజుల లోపల జిల్లా కలెక్టర్ ద్వారా తెలియపరచాలని ఆయన కోరారు.

# స్వామినాథంకు నివాళులు అర్పించిన మార్కెట్ చైర్మన్

భువనగిరి ప్రభాతవార్త:



భారత వ్యవసాయ శాస్త్రవేత్త, జన్యు శాస్త్ర నిపుణులు ఎమ్మెస్ స్వామినాథన్ మృతి పట్ల భోనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. శుక్రవారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలో ఆలకి, పేదరికం తగ్గించడంపై ప్రధానంగా అదృష్ట సాధించి ఎన్నో మేలైన వారి రకాలను సృష్టించి కొత్త రకాల ఉత్పత్తులను సృష్టించాని అన్నారు. ఆయన మరణం ప్రపంచంలో అభివృద్ధి సాధిస్తున్న మన దేశానికి ఎంతో లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి సబితా, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ నగర్‌లో అన్నదానం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నగర్ వినాయక స్వామి మండపం వద్ద శుక్రవారం అన్నదాత అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కూతురు లింగం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ దాచేపల్లి రాజు, ఊట్కూరి అశోక్ గౌడ్, మాజీ ఎంపీటీసీ ఎర్రగోకుల కృష్ణ, కుమ్మరి లక్ష్మణ్, చింతల కృష్ణ, ఎర్రగోకుల హనుమంతు, చింతల కోటయ్య, స్థానిక పాల చైర్మన్ గాండ్ల నర్సింగరావు, డాక్టర్ కిషన్ సింగ్, తలారి కరుణాకర్, కొత్త సదానందం, దేవి ప్రశాంత్, మాల్యాల భరత్, కొత్త కనకయ్య, గొల్లపల్లి శీను తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా తుమ్మల యుగేందర్ రెడ్డి

వలిగొండ ప్రభాతవార్త:



వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా మండలంలోని తుర్కపల్లి గ్రామానికి చెందిన తుమ్మల యుగెందర్‌రెడ్డిని నియమిస్తూ నియామక పత్రాన్ని శుక్రవారం డీసీసీ అధ్యక్షులు అండెం సంజీవ రెడ్డి అందించారు. ఈ సందర్భంగా యుగేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, నా ఎన్నికకు సహకరించి ప్రతి కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బదుగు సత్యనారాయణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామకృష్ణారెడ్డి, పబ్బు శ్రీనివాస్, పంజాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేలంపాటలో దక్కించుకున్న వారికి ప్రసాదం అందజేత

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో నవరాత్రి ఉత్సవాల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో నవరాత్రి ఉత్సవాల గణనాధుని వద్ద ప్రత్యేక పూజలు అందుకున్న అతి పవిత్రమైన విశేషమైన ప్రసాదాలను వేలంపాటలో వారికి అంద జేశారు. నంగునూరి సత్యనారాయణ లడ్డును దక్కి



ంచుకోగా, ఇమ్మడి నర్సింలు సేపును, నంగునూరు సత్యనారాయణ శేష వస్త్రాన్ని, పుల్లూరి శ్రీనివాస్ కరెన్సీ నోట్ల దండను, బెజగం నాగభూషణం, గంగిశెట్టి రాజు, నంగునూరి సత్యనారాయణలు దుప్పట్లను అందుకున్నారు. వీరికి పాల్గొన్న భక్తులు అభినందనలు తెలిపారు

# గట్టు నిఖిల్ తేజస్వినీ సన్మానించిన యువకులు

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలంలోని పలు గ్రామాలలోని గణేష్ మండపాలని బిఆర్ఎస్ పార్టీ యువ నేత గట్టు తేజస్వి నిఖిల్ సందర్శించారు. ఈ సందర్భంగా ముల్కలపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల కన్వీనర్ రాసాల ఐలేష్, గ్రామ శాఖ అధ్య క్షులు కొసిరబోయిన కనక రాజు, కోట వేణుగోపాల్, సిలు వేరు పరశురాం, సిలువేరు బాషా, కోట రాజు, మల్లెబోయిన సా



యిమల్లేష్, రాసాల రాజశేఖర్, మల్లెబోయిన శివ, గుండెబోయిన మహేష్‌లు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ ఉపసర్పంచ్ సీత రాజు, పార్టీ ఆలేరు నియోజకవర్గ యువజన విభాగం సెక్రటరీ జనరల్ సంతోష్ నాయక్, సోషల్ మీడియా కన్వీనర్, జూకంటి శ్రీకాంత్, తుర్కపల్లి యూత్ అధ్యక్షులు పుల్లెల లక్ష్మీకాంత్, యూత్ నాయకులు భాస్కర్, రవి తదితరులు పాల్గొన్నారు

# విజయదుర్గ ఆలయంలో సినీ పక్కిలో దొంగతన యత్నం

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

నేరేడుచర్ల పట్టణంలోని విజయదుర్గ ఆలయంలో పట్టపగలు సినీ ఫక్కీలో హుండీ చోరీకి గుర్తు తెలియని దుండగులు యత్నించారు. ఆలయ పూజారి మొలుగు శ్రీనివాసాచార్యులు తెలిపిన వివరాల ప్రకారం దేవాలయంలో పూజలు అనంతరం పూజారి 3 గంటల సమయంలో దేవాలయం గర్భగుడికి తాళం వేసి ఇంటికి వెళ్లిపోయాడు. అది గమనించిన దుండగులు సుమారు 4 గంటల సమయంలో గుడిలోకి ప్రవేశించి పెద్ద ఇనుపరాడ్‌తో హుండీని పెకిలించి అందులో ఉన్న నగదును దొంగిలించేందుకు యత్నించారు. హుండీ లాకర్ విరగ్గొట్టారు. గర్భగుడి తాళం పగుల గొట్టేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. భక్తులు పూజలకు వచ్చి పూజారికి సమాచారం అందించడంతో పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు పూజారి తెలిపారు. దొంగతనం విషయం తెలియడంతో ఆలయ కమిటీ అధ్యక్షుడు కొణతం ఆదిరెడ్డి, సభ్యులు ఆలయానికి వచ్చి పరిశీలించారు. పోలీసులు వచ్చి విచారణ జరిపారు. కేసు నమోదు చేయనున్నట్లు తెలిపారు. గతంలో ఒకసారి అర్ధరాత్రి హుండీ ఎత్తుకెళ్లి ఆర్‌కె- 3 కాలువలో పగలగొట్టి నగదు దొంగిలించారు. పలుసార్లు ఆలయంలో దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఇప్పటికైనా సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు.

# రైతులకు 24 గంటల కరెంటు నిరంతరాయంగా ఇవ్వాలి

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

అష్టకష్టాలు పడి పంటలు సాగు చేసుకునే రైతులకు నిరంతరాయంగా 24 గంటల కరెంటు అందించాలని కోరుతూ సిపిఎం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం విద్యుత్ డీఈ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం డిఈ వెంకటకృష్ణయ్య, ఏడి నక్రునాయక్‌లకు మెమో రాండం అందించారు. ఈ స



ందర్భంగా సిపిఎం జిల్లా కార్యద ర్శిసభ్యుడు, పట్టణ కార్య దర్శి నాగారపు పాండు మాట్లాడుతూ ప్రభుత్వం 24 గంటల కరెంట్ అందిస్తున్నామని పేపర్‌లో పదే పదే ప్రకటనలు ఇస్తున్నారని ఆచరణలో ఎక్కడా కనిపించడం లేదన్నారు. దీనికి తోడు వచ్చే కరెంటు లోవోల్టేజి రావడంతో రైతుల మోటార్లు కాలిపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రస్తుతం వరి పంటలు పొట్టదశకు చేరుకుంటున్నాయని, ఈ తరుణంలో సరిపడా నీరు అందకపోతే దిగుబడి పూర్తిగా తగ్గి రైతులు తీవ్రంగానష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కమిటీసభ్యుడు పల్లె వెంకటరెడ్డి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, సభ్యుడు దుగ్గి బ్రహ్మం, తెలంగాణ జిల్లా కమిటీ సభ్యుడు రేపాకుల మురళి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, చిన్నపరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మకొమ్ము యోనా, రేపాకుల వెంకన్న, రేపాకుల వీరస్వామి, పంగ వెంకటి, పంగ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# వచ్చే ఎన్నికల్లో బిఎస్పీని ఆదరించండి

**...వెంకటేష్ చౌహాన్**

*చింతపల్లి,29సెప్టెంబర్,(ప్రభాతవార్త):*

వచ్చే ఎన్నికల్లో బిఎస్పీని ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని దేవరకొండ బిఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వెంకటేష్ చౌహాన్ అన్నారు. దేవరకొండ నియోజకవర్గంలోని బిఎస్పీ పార్టీ నిర్మాణంలో భాగంగా మండలంలోని గోడుకొండ్ల, పోలెపల్లి రాంనగర్ గ్రామాలలో మండల అధ్యక్షుడు ముదిగొండ మొగులయ్య ఆధ్వర్యంలో శుక్రవారం గడపగడపకు వెళ్లి బిఎస్పీ పార్టీని,ఏనుగు గుర్తును, డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ త్యాగాన్ని, రాష్ట్రంలో ఎస్సీ,బిసి ఎస్టీ మైనార్టీలకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించారు. కార్యక్రమానికి వెంకటేష్ చౌహాన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ చింతపల్లి మండలంలో వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పెన్షన్లు రాక యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక ,పేదలు ఇండ్లులేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో బిఎస్పీని గెలిపిస్తే ప్రజల సమస్యలనన్నింటిని తీర్చి,అన్ని



వర్గాలవారికి అనేక సౌకర్యాలు కల్పిస్తామని, హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బాసెప్ అధ్యక్షులు ఏకుల రాజారావు, బిఎస్పీ నియోజకవర్గ మహిళా కన్వీనర్ లలిత సహని, బిఎస్పీ చేరికల కమిటి అధ్యక్షుడు కొండ్రపల్లి రమేష్,మండల అధ్యక్షుడు ముదిగొండ మొగులయ్య, ప్రధాన కార్యదర్శి ప్రకాష్; బివిఎఫ్ దేవరకొండ మండల కన్వీనర్ కుక్కముడిమురళి, ప్రజా గాయకుడు ఆరెకంటి జగన్, బాలకృష్ణ, మురళి,తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లిలో అత్యధికంగా గణేష్ లడ్డూ వేలం 2లక్షల 55వేలు

**...వేలంపాటలో లడ్డూ దక్కించుకున్న వంగాల రమేష్**

*చింతపల్లి,29సెప్టెంబర్,(ప్రభాతవార్త):*

గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని చింతపల్లి ఎక్స రోడ్డు వద్ద వర్తక సంఘం శ్రీ సాయి గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొలువదీరిన గణనాథుడి వద్ద స్వామివారి లడ్డు ప్రసాదం వంగాల రమేష్ 2లక్షల 55వేల రూపాయలకు, చిన్న లడ్డు లక్ష రూపాయలకు ఆలంపల్లి పాండురంగయ్య, స్వామి వారి మెడలో ధరించిన పైసల దండ 55వేల కదారి రవి దక్కించుకున్నారు. వారికి సాయి గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, కొమిరిశెట్టి



వెంకటయ్య, ఆలంపల్లి పాండురంగయ్య, చెట్లపల్లి హరిప్రసాద్, సుమన్రాల నగేష్,వికె శ్రీను, ఉప్పుల మోహన్‌బాబు, అగిరు రవి, నర్సింహా, వంగాల రమేష్, నీల అశోక్, పూరే పాండయ్య,ఆగిరు శ్రీనిఆవస్; శ్రీనివాస్, చంద్ర కాంత్, సాయిప్రసాద్, మాధవ్,మహేష్, వంశి ,అభిరామ్, చరణ్,ఆదిత్, సత్య,ఆకాష్,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన చిన్నారికి వైద్యఖర్చుల కోసం

**...ఎమ్మెల్యే 50వేల ఆర్థిక సహాయం**

*నాంపల్లి,29 సెప్టెంబర్,(ప్రభాతవార్త):*



నాంపల్లి మండలం నామానాయక్ తండాకు చెందిన వద్య దీక్షిత పది రోజుల క్రితం ఘట్‌కేసర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడింది.పసునూరు మాజీ సర్పంచ్ పోగుల వెంకట్‌రెడ్డి ఈ విషయాన్ని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే చిన్నారికి మెరుగైన చికిత్స నిమిత్తం 50వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నామానాయక్ తండా సర్పంచ్ రామావత్ సుగుణ బాబురావు, గ్రామశాఖ అధ్యక్షులు వద్య జగన్, మండల ఎస్టీ సెల్ నాయకులు వద్యా నరేష్, దేవావత్ రవి, వార్డు మెంబర్ నరేష్,తదితరులు ఉన్నారు.

## తిప్పర్తిలో ధర్మసమాజ్ పార్టీ పాదయాత్ర

**తిప్పర్తి, సెప్టెంబర్ 29,ప్రభాతవార్త:** డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు తిప్పర్తి మండలంలో దుప్పలపల్లి మరియు కంకణాల పల్లి గ్రామాలలో ధర్మ సమాజ్ పార్టీని గడపగడపకు నల్లగొండ నియోజకవర్గ ప్రతిపాద ఎమ్మెల్యే అభ్యర్థి వంశీ వర్ధన్ పాదయాత్ర ద్వారా పరిచయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పార్టీ మండల కన్వీనర్ రజిత నగేష్ మహారాజ్, కో కన్వీనర్లు శశి మహారజన, నరేష్, రమేష్ మండల కమిటి సభ్యులు గణేష్, సూర్య,వినోద్, సైదులు, అనిల్ గౌరవ అతిథులు దినేష్ మహారాజ్, నవీన్ మహారాజ్ పాల్గొన్నారు.



## అంగన్వాడీల అరెస్టు అప్రజాస్వామికం

**...ఉజ్జిని రమాదేవి**

*చింతపల్లి,29సెప్టెంబర్,(ప్రభాతవార్త):*

దేవరకొండ నియోజకవర్గంలో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ పర్యటన నేపథ్యంలో శుక్రవారం చింతపల్లి మండలంలో అంగన్వాడీ టీచర్లను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా



ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షురాలు ఉజ్జిని రమాదేవి మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లను అరెస్టు చేయడం అప్రజాస్వామికం అన్నారు. మహిళలని చూడకుండా పోలీస్‌స్టేషన్‌లో కూర్చో బెట్టడం సరైంది కాదన్నారు.రాష్ట్రంలో ప్రజా స్వామ్య పద్ధతిలో సమ్మె చేసే హక్కు లేదా అని ప్రశ్నించారు. అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.వెంటనే వారిని విడుదల చేయాలని ,అంగన్వాడీలకు మంత్రి సత్యవతిరాథోడ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## గణేశుని విగ్రహాల వద్ద అన్నదానం

**చిలుకూరు, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త ;** మండలంలోని వివిధ గ్రామాలలో వినాయకుని వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించిగణేశుని శోభాయాత్ర ఘనంగా ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలోని వినాయకుని విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి కోదాడ డీఎస్పి ప్రకాశ యాదవ్, చిలుకూరు ఎస్ఐ శ్రీనివాస్ యాదవ్‌లు పాల్గొని గణేశునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న దాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొడారు (బాబు) వెంకటేశ్వర్లు, సొసైటి చైర్మన్ అలసకాని జనార్దన్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైనవారికి డబుల్ బెడ్రూం ఇళ్లను అందించాలి

**..ఎమ్మార్వోకి వినతి**

*చింతపల్లి,29 సెప్టెంబర్,(ప్రభాతవార్త):*

మండలంలోని నెల్వలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోగల డబుల్ బెడ్రూం ఇళ్లను అర్హులైనవారికి అందించాలని చింతపల్లి మండల ఎమ్మార్వోకు శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, భారతీయ యువమోర్చా దేవరకొండ అసెంబ్లీ కో కన్వీనర్ గొడ్డటి మధుయాదవ్‌లు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాటాడుతూ నెల్వలపల్లి గ్రామంలో కొన్నికుటుంబాలు రైతువేదిక,డబుల్‌బెడ్రూం, క్రీడాప్రాంగణం కోసం ,మరికొంతమందికి వారి స్థలాలను వారికి, డబుల్‌బెడ్రూం ఇల్లు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని,హామీ ఇచ్చిన వారికి ఆదేవిధంగా అర్హులైనవారికి డబుల్‌బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని అన్నారు.లిస్టులో ఇచ్చినవారితోపాటు గ్రామంలోని 56 కుటుంబాలను కలుపుకుని ఇళ్ల పనులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని పూర్తి చేసిన తరువాతనే 96మంది సభ్యులకు 'ఇళ్ల పంపిణీ చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు వారు తెలిపారు.కార్యక్రమంలో నెల్వలపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బండ్ల నగేష్, బిజెపి బూత్ అధ్యక్షుడు తుల్ల రామకృష్ణ, అంగిరేకుల మధు, తుళ్ల రాజు, గార్లపాటి కృష్ణయ్య, గజ్జల మల్లారెడ్డి, తూళ్ల సైదులు, పగిళ్ల శ్రీను,తుళ్ల రాంబాబు,అర్హులైన కుటుంబాల సభ్యులు,యువకులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి**

*నల్లగొండటౌన్ సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలో ప్రతి విద్యార్థికి కార్పోరేట్ స్థాయి విద్యనందించడమే కెసిఆర్ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన బిఈడి కళాశాల నూతన భవనాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు అధునాతన కళాశాల భవనాన్ని తెలంగాణ ప్రభుత్వం అందించడం సంతోషకరమన్నారు. కెసిఆర్ నాయకత్వంలో విద్యారంగంఅభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ చీర పంకజ్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, జడ్పీ కోఆప్షన్ మెంబర్ తీగల జాన్ శాస్త్రి, కౌన్సిలర్ రహీం, జిల్లా విద్యాశాఖ అధికారులు, ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

## నిత్యావసర వస్తువులు పంపిణీ

**చిట్యాల, సెప్టెంబర్ 29,ప్రభాతవార్త:** శ్రీ సత్యసాయి సేవ భజన మండలి ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువుల పంపిణీ నిర్వహించారు. తమ సంస్థ ద్వారా ప్రతినెల 3నిరుపేద కుటుంబాలకు నెలకు సరిపడా నిత్యావసర వస్తువులను పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడిశెట్టి యూన్సీ, చందా నాగలక్ష్మి, మేడిశెట్టి అంజయ్య, బందారు జనార్దన్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# దళిత కుటుంబాలకు ఉచిత విద్యుత్ అమలు చేయాలి

**చిట్యాల, సెప్టెంబర్ 29,ప్రభాతవార్త:**

దళిత కుటుంబాలకు 300 యూనిట్ల వరకు గృహ అవసరాలకు ఉచిత కరెంటు ఇవ్వాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటి సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం ముందు శుక్రవారం నాడు కెవిపిఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం 342 జీవో ప్రకారం ప్రతిపేద దళిత కుటుంబానికి 101 యూనిట్ల వరకు కరెంటు ఉచితంగా ఇవ్వాల్సి ఉండగా అది సక్రమంగా అమలు జరగటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే 342 జీవో సక్రమంగా అమలు జరగడం లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఏ విధంగా అమలు అవుతుందో అర్థమవుతుందని విమర్శించారు. బడా పెట్టుబడిదారులకు, కంపెనీ యాజమాన్యాలకు కోట్ల రూపాయలు సబ్సిడీ ఇచ్చేసర్కార్ పేద కుటుంబాలకు ఇచ్చే ఉచిత కరెంటు విషయంలో తగిన శ్రద్ధ చూపకపోవడం విచారకరమని ఆవేదనవ్యక్తం చేశారు. అనంతరం ఏఈ రవీందర్‌రెడ్డికి వినతి పత్రం



అందజేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటి సభ్యులు ఈసం రాజు, బొడ్డు బాబురావు, మామిడి రాములు, ఐద్వా రాష్ట్ర సభ్యురాలు జిట్ట సరోజ, పంది నరేష్, కత్తుల యాదయ్య, కోనేటి రాములు, చంద్రగిరి రవికుమార్, జిట్ట స్వామి, మేడి సుగుణమ్మ, పాల లక్ష్మయ్య, సాలయ్య, ముత్తయ్య, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి సమ్మె నోటీస్

**చిట్యాల, సెప్టెంబర్ 29,ప్రభాతవార్త:**

మున్సిపల్ కార్మికుల వేతనాల పెంపు ఉద్యోగ భద్రత తదితర సమస్యల పరిష్కారం కోసం సమ్మె నోటీస్‌ను మున్సిపల్ కమీషనర్ రామ్ దుర్గా రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం చెల్లిస్తున్నట్లుగా మున్సిపల్ కార్మికులకు రూ. 21వేలు వేతనం అందివ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగులేబర్ చట్టాలను రద్దు చేయాలని మున్సిపల్ కార్మికులకు అన్ని కార్మికచట్టాలను అమలు చేయాలనికోరారు. ఆదివారం, పండుగ సెలవు దినాలలో ఎనిమిది గంటల పని విధానం అమలుచేయాలని అన్నారు. మున్సిపల్‌లో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్, ఇతర పద్ధతిలో పనిచేసిన వారందరినీ పర్మినెంట్ చేయాలని కోరారు. జీవో నెంబర్ నాలుగు ప్రకారం వేతనాలు చెల్లించి, పిఎఫ్, ఈఎస్ఐ లాంటి చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు



మొదట ప్రాధాన్యత ఇచ్చి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని ఇల్లు, ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి రుద్రవరం నరసింహ, కోశాధికారి పాలా లక్ష్మమ్మ, జిట్ట మనమ్మ, పాల దుర్గమ్మ, ధనలక్ష్మి, సైదులు, మల్లేష్, ఆండాలు, యమున, వరలక్ష్మి, బోడ అలివేలు, మీసాలకిషన్, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కేతేపల్లి మండల ప్రవాస్ యోజన

**కేతేపల్లి, సెప్టెంబర్ 29,ప్రభాతవార్త:**

రాష్ట్ర పిలుపు మేరకు బిజెపి మండల అధ్యక్షులు రాచకొండ గోపిగౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని సాందిపని హైస్కూల్‌లో జరిగిన మండల ప్రవాస్‌యోజన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రవాస్ యోజన మండల ఇంచార్జికొత్తపల్లి వెంకట్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతం కొరకు మండల కమిటి, బూత్ కమిటీల పటిష్టం చెయ్యడం



చాలా అవసరమన్నారు. ప్రతికార్యకర్త ఈమూడు నెలలుపార్టీకి సమయాన్ని ఇచ్చిపార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. ఈసమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఐతగోని అనిత, కేతేపల్లి మండల సహ ఇంచార్జి కిసాన్ మోర్చాజిల్లా ప్రధాన కార్యదర్శి గుడుగుండ్ల సాయన్న, బిజెపి జిల్లాకార్యవర్గ సభ్యులు కూరెల్లి వెంకన్న, జటంగి రాంచంద్రయ్య, తడోజు నర్సింహచారి, చెరుకు రోశయ్య,రాచకొండ శ్రీను, బిజెపి మండల ప్రధాన కార్యదర్శిలు పిట్టల వెంకట్, గోపనబోయిన కృష్ణ, మండల ఉపాధ్యక్షులు వీర బోయిన నాగయ్య, మండల కోశాదికారి ఐతగోనిచంద్రశేఖర్, యువ మోర్చా అధ్యక్షులు జటంగి సైదులు, ఓబిసి మోర్చా అధ్యక్షులు మున్నా నగేష్, మహిళా మోర్చా అధ్యక్షులు సమ్మెట విజయక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఎంటిఎస్ జీవో త్వరగా వచ్చేలా చూడాలి

**కేతేపల్లి, సెప్టెంబర్ 29,ప్రభాతవార్త:**



నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గ క్యాంప్ ఆఫీస్‌లో మంత్రి తన్నీరు హరీష్‌రావుని కలిసి సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఎంటిఎస్ జీవో త్వరగా వచ్చేలా చూడాలని కోరడం జరిగింది. దానికి వారు సానుకూలంగా స్పందించారు. ఎన్నో సంవత్సరాలుగా విద్యాశాఖ అభివృద్ధికి కృషి చేస్తున్న 22వేల మంది సమగ్ర శిక్ష ఉద్యోగులము ఎంటిఎస్ ద్వారా కొంతైనా కుటుంబ పోషణ భారం కాకుండా ఉంటుందని ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కంచర్ల మహేందర్ తెలుపడం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు చంద్రశేఖర్ గౌడ్, మల్లయ్య, యల్లయ్య, కెజిబివిఎస్ సిబ్బందిలు పాల్గొన్నారు.

# వినాయకపూజలలో పాల్గొన్న చిరుమర్తి

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం వద్ద పట్టణ యూత్ ఆధ్వర్యంలో మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు పుల్లెంల వెంకట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్. బుధవారం ఆయన వినాయక మండపాన్ని సందర్శించి యువతలో ఉత్సాహాన్ని నింపారాయన. భక్తి , శాంతి సన్మార్గంలో నడిచి మంచి సమాజ నిర్మాణానికి తోడ్పడాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యూత్ నాయకులు ఆయనను గజమాలతో సత్కరించి సన్మానించారు. కార్యక్రమంలో పుల్లెంల మహేశ్, మట్టిపల్లి రాజు, పట్టణ శాఖ యూత్ అధ్యక్షుడు నడింపల్లి మహేశ్, యువనాయకులు, గ్రామస్థులు, ప్రజలు పాల్గొన్నారు.






# ఉన్నతి కార్యక్రమం విద్యార్థుల ప్రతిభను పెంచుతుంది

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**



ఉన్నతి కార్యక్రమం విద్యార్థుల ప్రతిభను పెంచుతుందని, దీనిని ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా అమలు చేసి విద్యాప్రమాణాలను పెంచాలని జిల్లా విద్యాశాఖాధికారి భిక్షపతి అన్నారు. శుక్రవారం మండలంలోని నార్కట్ పల్లి, యల్లారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్న పాటశాలలను ఆయన సందర్శించి ఉన్నతి కార్యక్రమ ఆవశ్యకతను వివరించారు. ఉన్నతి కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు నిర్వహిస్తున్న పరీక్ష పత్రాలను పరిశీలించి ఉపాధ్యాయులకు తగు సూచనలను అందజేశారు. స్టేట్ ఎడ్యుకేషన్ అఛీవ్‌మెంట్ సర్వే పరీక్షల పేపర్లను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించి ఎజెన్సీల వాళ్ళు సమ్మెలో ఉన్నా మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని పాఠశాల యాజమాన్యానికి తెలిపారు. అదే విధంగా రాగి జావ వల్ల విద్యార్థుల్లో కలిగే లాభాలను గురించి వివరించి ప్రతి ఒక్కరూ రాగి జావ సేవించాలని సూచించారు. కార్యక్రమంలో బి.హిమజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపుకు సహకరించాలి

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**



బిఆర్ఎస్ పార్టీలో జరుగుతున్న మోసాలకు అడ్డుకట్ట వేయడానికి నకిరేకల్ నియోజకవర్గ నిజమైన అభివృద్ధికి గాను మాజి శాసన సభ్యులు వేముల వీరేశం కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ అధ్యక్షుడు ధాక్రే ఆధ్వర్యంలో డిల్లీలో కాంగ్రెస్ పార్టీలో చేరి తిరిగి వస్తుండగా నార్కట్‌పల్లి వద్ద మాజి సర్పంచ్ దూదిమెట్ల సత్తయ్య ఆధ్వర్యంలో ఇటీవలి పార్టీ మారిన నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికి ఆయన గెలుపుకు పూర్తి కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు గడ్డం పశుపతి, పుల్లెంల అచ్చాలు గౌడ్, వేముల నర్సింహ్మా, మాదాసు నర్సింహ్మా, సట్టు సత్తయ్య, గాయం శ్యాంసుందర్ రెడ్డి, బింగి కొండయ్య, బింగి మహేశ్, తుమ్మలగూడెం , మాండ్ర, యడవెల్లి గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాషువాకు ఘన నివాళి

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

నవయుగ కవి చక్రవర్తి జాషువా 128వ జయంతిని మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



తెలుగు శాఖ అధ్యాపకులు గంగాధర నరసింహ మాట్లాడుతూ పంచములుగా ముద్రించబడిన దళితుల అభ్యున్నతికి జాషువా చేసిని కృషిని, ఆయన రచనల్లో ఉన్న విశిష్ఠతను, వైవిధ్యాన్ని విశ్లేశిస్తూ ఆయన రచనా కౌశలాన్ని వివరించారు. నేటి యువతరం గుర్రం జాషువా లాగ ప్రజల నాలుకలపై జీవించే మంచి కవులుగా అవతరించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు డా॥ఆనంద్, డా॥సత్యనారాయణ రెడ్డి, అనిత కుమారి మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రామన్నపేట, నకిరేకల్‌లో మంత్రి హరీష్‌రావు పర్యటన



మొదటి పేజీ తరువాయి

యాదాద్రి జిల్లా నకిరేకల్‌లోని రామన్నపేట మరియు నకిరేకల్ హరీష్‌రావు కామెంట్స్ ఇంటింటా తాగునీళ్ళు ఇచ్చినీటి కష్టాలు తీర్చింది కెసిఆర్ గతంలో ఎమ్మెల్యే రావాలంటే ముందు ట్రాక్టర్లతో వచ్చే నీటి సమస్య తీర్చేది రెండువేల ఫించన్ ఇస్తున్నది సిఎం కెసిఆర్ దేశంలో అత్యధిక ఫించన్లు ఇస్తున్నది కెసిఆర్ అత్త కోడళ్ళ పంచాయతీ బంద్ అయింది ఫించన్ల వలన వృద్ధులు వితంతువులు వికలాంగులకు ఆత్మగౌరవం పెరిగింది. కాంగ్రెస్ వాళ్ళు అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. 50ఏళ్ళనుండి ఎందుకు ఇవ్వలేదు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ చత్తీస్గడ్, కర్ణాటకలో ఎందుకు ఇవ్వటం లేదు అక్కడ చేతకాదు ఇక్కడ ఏల సత్యమవుతుంది. ఆడబిడ్డ ఉన్న తల్లికి కొండంత అండ కెసిఆర్ రూ.12లక్షల 74వేల మంది పెళ్ళిళ్లకు చెక్కులు ఇచ్చాము. ఎమ్మెల్యే కోరిక మేరకు నిధులు పెంచి రూ.17కోట్లతో రామన్నపేటలో మంచి ఆసుపత్రి అందుబాటులోకి తెస్తాం. నాడు నేడు రానుబిడ్డ సర్కారు దవఖానకు అంటే నేడు సర్కారు దావఖానాకి పోతా అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ 30నుండి 40 నియోజకవర్గంలో పోటీ చేసేందుకు సభ్యులు లేరు ఇక్కడ నాయకుడు ఒకరు 24గంటల కరెంటు రావడం లేదు అంటున్నాడు. అందులో వేలు పెట్టి చూడు కరెంటు వస్తుందో రాదో తెలుస్తుంది. దాని మీద ఎన్నికల ప్రోతాం త్వరలో అద్భుతమైన మెనిఫెస్టో వస్తుంది. కాంగ్రెస్ బిజెపి దిమ్మతిరిగేలా టిఆర్ఎస్ మెనిఫెస్టో ఉంటుంది. సిఎం కెసిఆర్ త్వరలో శుభవార్త చెబుతారు. కెసిఆర్ మాట తప్పలదు. తెలంగాణ తెస్తా అన్నాడు సాధించిపెట్టాడు కానేకాదు రానేరాదు అన్న తెలంగాణ ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా తెలంగాణను సాధించాడు. ఎమ్మెల్యే లింగయ్యకు కనీసం హైద్రాబాదులో ఇల్లు కూడా లేదు కళ్ళు మూసిన కళ్ళు తెరిచిన నకిరేకల్ నియోజకవర్గ ప్రజల సేవ కోసమే కృషి చేస్తున్నారు. ఈకార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, రాజ్యసభసభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్, షీప్ అండ్ గోట్ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, గ్రంథాలయ చైర్మన్ రేగట్టే మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బెల్టు షాపులపై పోలీసులు దాడులు



**చౌటుప్పల్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

బెల్టు షాపులపై పోలీసులు శుక్రవారం మెరుపు దాడులు నిర్వహించారు. మండలంలోని ధర్మోజిగూడెం, లక్కారం, లింగోజిగూడెం, కొయ్యలగూడెం, చౌటుప్పల్‌లోని 8 బెల్టు షాపులపై మెరుపు దాడులు నిర్వహించి సుమారు రూ.70 వేల విలువచేసే వివిధ రకాల మద్యంను స్వాదీనం చేసుకుని బెల్టు షాపుల నిర్వాహకులపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

## స్కూల్ బస్సునడుపుతుండగా

# గుండెపోటుతో డ్రైవర్ మృతి

### బస్సులోని 20మంది చిన్నారులు సురక్షితం





**పెద్దఅడిశర్లపల్లి, సెప్టెంబర్29, ప్రభాతవార్త :** ఓ స్కూల్ బస్సు నడుపుతుండగా డ్రైవర్‌కి గుండెపోటు వచ్చింది, వెంటనే డ్రైవర్ అప్రమత్తమైన రోడ్డు ప్రక్కనే ఉన్న విద్యుత్తు స్థంబాన్ని నుంచి తప్పించి మట్టి దిబ్బపై ఆపి 20 మంది చిన్నారులను సురక్షితంగా కాపాడిన సంఘటన నల్లగొండ జిల్లా పిఏపల్లి మండల కేంద్రంలో శుక్రవారం నాడు చోటుచేనుకుంది, సంఘటన వివరాలు మండల కేంద్రాన్నికి చెందిన శ్రీ కృష్ణవేణి టాలెంట్ పాఠశాల బస్సు శుక్రవారం సాయంత్రం విద్యార్థులను ఎక్కించుకొని డ్రైవర్ శిరసువాడు ఆంజనేయులు 50సం, వెళ్తుండగా గుండెపోటు వచ్చింది, దీంతో అతను బస్సును పక్కనే ఉన్న విద్యుత్తు స్థంబాన్ని నుంచి తప్పించి మట్టి దిబ్బపై ఆపి కుప్పకూలి మృతి చెందాడు, చుట్టుపక్కల వాళ్లు వచ్చి చూడగా ఆంజనేయులు స్టీరింగ్‌పై తలవాల్చాడు, బ్రేక్‌పైన కాళ్లు వేసి బస్సును ఆగడంతో విద్యార్థుల ప్రాణాలు దక్కాయి, వెంటనే డ్రైవర్‌ను ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు, ప్రమాదం జరిగిన బస్సులో 20 మంది చిన్నారులు సురక్షితంగా ఉన్నారు, త్రుటిలో పెను ప్రమాదం తప్పడంతో విద్యార్థుల తల్లిదండ్రులు, అధికారులు ఊపిరిపీల్చుకున్నారు, విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు అయితే డ్రైవర్ కుటుంబంలో విషాదఛాయలు అలముకున్నాయి.

# మృతుల కుటుంబాలకు ఎంపీ కోమటిరెడ్డి ఆర్థిక సహాయం



**తిప్పర్తి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** నల్లగొండ నియోజకవర్గం తిప్పర్తి మండలంలో వివిధ కారణాలతో చనిపోయిన మూడు కుటుంబాలకు భువనగిరి ఎంపి, కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రూ.80వేల సాయం అందించారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ద్వారా ఆ కుటుంబాన్ని పరామర్శించి సహాయం అందజేసి అండగా నిలిచారు. రామలింగాలగూడెంలో మృతుని కుటుంబానికి రూ.50వేలు తిప్పర్తి మండలం రామలింగాలగూడెం గ్రామానికి చెందిన బచ్చనబోయిన సైదులు యాదవ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా భువగిరి పార్లమెంట్‌సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రూ.50వేలు సాయం చేశారు. తిప్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జూకూరి రమేష్ తిప్పర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం సుధీర్ మాజీ సర్పంచ్ వనపర్తి అంజయ్య, జిల్లా నాయకులు వనపర్తి శ్రీరాములు శుక్రవారం బచ్చనబోయిన సైదులు యాదవ్ నివాసానికి వెళ్ళి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డివెంకట్‌రెడ్డి పంపిన రూ. 50వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు గుమ్ముల మోహన్‌రెడ్డి, తిప్పర్తి ఎంపిటిసి1 పల్లె ఎల్లయ్య, మామిడాల మాజీ ఎంపిటిసిపాదూరి శ్రీనివాస్‌రెడ్డి, వార్డు సభ్యులు వనపర్తి సైదులు, జూకూరి సైదులు, వనపర్తి శ్రీనివాస్, దొంగరి చిన్న సైదులు, వలిశెట్టి పెద్ద యాదయ్య, వలిశెట్టి చిన్నయాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

కంకణాలపల్లిలో మృతుని కటుంబానికి రూ.20వేలు సహాయం తిప్పర్తి మండలం కంకణాలపల్లి గ్రామంలో విశ్వనాథుల సదాశివం అనారోగ్యంతో మృతి చెందగా భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆ కుటుంబానికి రూ. 20వేలు సహాయం చేశారు. శుక్రవారం వారి నివాసానికి వెళ్ళి సదాశివం పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మామిడాలలో రూ. 10వేల సహాయం తిప్పర్తి మండలం మామిడాల గ్రామంలో కొంగరి కమలమ్మ అనే మహిళ అనారోగ్యంతో మృతి చెందగా భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆ కుటుంబానికి పార్టీ శ్రేణుల ద్వారా ఈరోజు రూ.10వేల సహాయం అందజేశారు. మామిడాల మాజీఎంపిటిసి పాదూరి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ బొల్లేద్దు నాగరాణి, కమ్మలమ్మ కుటుంబాన్ని పరామర్శించారు.



# చేపూరు గ్రామంలో మేరీ మాటి మేరా దేశ్ కార్యక్రమం

**గుర్రంపోడ్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**



గుర్రంపోడ్ మండలంలోని చేపూరు గ్రామంలో పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో మేరీ మాటి మేర దేశ్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న వలిశెట్టి జానకి రామయ్య ఇంటి నుంచి మట్టి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జానకీ రామయ్య మనుమడు వినయ్, మాజీ సర్పంచ్ వలిశెట్టి సునీత, పోస్టల్ అధికారులు కృష్ణయ్య, బిపిఎం విజయ్‌కుమారి, మామిడి నీలయ్య, రాజు, రవింద్రాచారి, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# కుల వృత్తులను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి :ఎమ్మెల్యే రవీంద్రకుమార్

**దేవరకొండ, 29సెప్టెంబర్, ప్రభాతవార్త:**

గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి , కుల వృత్తులను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే , బిఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రామావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం దేవరకొండ మండలం కొండభీమానపల్లి చెరువులో ఎమ్మెల్యే రవీంద్రకుమార్ ఉచిత చేపపిల్లలను వదిలారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వృత్తులను ఆదుకునేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని, అందులో భాగంగానే మత్స్యకారుల జీవనోపాధికోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెరువులు, రిజర్వాయర్‌లలో ఉచిత చేపపిల్లల వదులుతున్నట్లు తెలిపారు. అదేవిదంగా సబ్సిడిలపై ఆటోలు, మోపెడ్ బైక్‌లు, పరికరాలు ప్రభుత్వం అందజేస్తుందన్నారు దేశంలో ఏరాష్ట్రంలో లేనివిదంగా వంద శాతం ఉచితంగా చేప పిల్లలను పంపిణి చేస్తున్న

ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. చేపల పెంపకం కోసం సీడ్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి సలహాదారుడు మారుపాకుల సురేష్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు టివిఎన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ శివయ్య, బొడ్డుపల్లి కృష్ణ, నేనావత్ నర్సింహ, హన్మంత్, అధికారి మారయన, ఎంపిడివో శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# రహదారి నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే

*నిడమనూరు, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త*



మండలంలోని ఊట్కూరు - నందికొండ వారిగూడెం వరకు రూ. 3.75 కోట్ల్లతో, నిడమనూరు మండల కేంద్ర ం నుండి చింతగూడెం వరకు రూ. 4.35 కోట్లతో నిర్మించనున్న బిటి రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం నాగార్జునసాగర్ శాసనసభ్యులు నోముల భగత్ శంఖు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. సీఎం కెసిఆర్ గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను సైతం అమలు చేసి ప్రజలకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా సుపరిపాలన అందిస్తున్నా రన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా అమలు జరగడం లేదని, దేశంలోని అన్ని రాష్ట్రాలు తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధిని ఆదర్శంగా తీసుకుంటున్నాయన్నారు. ఈ కార్యక్రమాల్లో జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఎంపిపి బొల్లం జయమ్మ, జడ్పీటీసి నందికొండ రామేశ్వరి, నిడమనూరు, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్లు మర్ల చంద్రారెడ్డి, జివ్వాజి వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చేకూరి హనుమంత రావు, మండల పార్టీ అధ్యక్షుడు తాటి సత్యపాల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మెరుగు రామ లింగయ్య, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పోలే డేవిడ్, ఆర్ఎస్ఎస్ జిల్లా డైరెక్టర్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లచ్చయ్య, దేవాలయ చైర్మన్ మేరెడ్డి వెంకటరమణ, సీనియర్ నాయకులు సత్య నారాయణరెడ్డి, సర్పంచ్‌లు జానయ్య, రాంబాబు, కేశ శంకర్, మండల ఎస్సీ సెల్ అధ్య క్షుడు ఆలంపల్లి నరేష్, స్థానిక సర్పంచ్ నర్సింగ్ విజయ్‌కుమార్, మారె ్కట్ కమిటీ డైరెక్టర్ నర్సింగ్ లచ్చయ్యగౌడ్, ఎంపిటిసి రాధ నరేందర్, బొల్లేపల్లి వెంకటేశం, సత్యనారాయణరెడ్డి, ఆది మల్ల భాస్కర్, నూనె ఉపేందర్, వార్డు సభ్యులు ఎలిజాల సైదయ్య, మద్దెల శేఖర్, బత్తిని పుష్పలత, నర్సింగ్ వెంకటయ్య, నాటు సతీష్, మండల సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి ప్రధాన కార్యదర్శి కురిమిటి నర్సింహ, గ్రామ సోషల్ మీడియా అధ్యక్షుడు ఎలిజాల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి మోడి తెలంగాణ పర్యటన

## ...కొమ్ము వెంకటయ్య

*చందంపేట,29 సెప్టెంబర్,ప్రభాతవార్త:*



అక్టోబర్ 1న పాలమూరులోని పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్స వానికి ప్రధాన మంత్రి నరేంద్రమోడి విచ్చేస్తున్నారని, వారిని స్వాగతిస్తు న్నామని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమ్ము వెంకటయ్య తెలిపారు. పాలమూరు లోని బూత్పర్‌లోగల ఐటిఐ గ్రౌండ్‌లో జరిగే బహిరంగ సభను బిజెపి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ మంత్రి కెటిఆర్ వ్యాఖ్యలను ఖండించారు. వరాల జల్లు కురిపించ డానికి వస్తున్న ప్రధాని మెడిని స్వాగతించాల్సి ందిపోయి ఏ ముఖంపెట్టుకుని వస్తున్నారు అని కెటిఆర్ అనడం సరికాదని అన్నారు. మీ పాలన అంతం చేయడానికి, ప్రజలను చైతన్య పరచడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రధాని గురించి అవహేళనగా మాట్లాడితే సహించేదిలేదని హెచ్చరించారు.

# 15కోట్లతో ఆసుపత్రిని అందుబాటులోకి తెస్తాం

**కోతలు లేని విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ**

**వృద్దులు వితంతువులకు వికలాంగులకు ఆత్మగౌరవాన్ని పెంచిన ఘనత కేసిఆర్‌దే**

**ఆడబిడ్డ ఉన్న ప్రతి తల్లికి కేసిఆర్ కొండంత అండ**

**12లక్షల 74వేల పెళ్ళిళ్ళకు కేసిఆర్ సహాయం**

**ప్రతిపక్షాలకు దిమ్మతిరిగే విధంగా బిఆర్ఎస్ మానిఫెస్టో**

**ప్రజల తీర్పును శిరసావహిస్తాం : ఆర్థిక ఆరోగ్య శాఖా మాత్యులు తన్నీరు హరీష్‌రావు**

*రామన్నపేట, సెప్టెంబరు29 ప్రభాతవార్త*



రామన్నపేట ప్రభుత్వాసుపత్రి 15 కోట్లతో అభివృద్ధి చేసి అందుబాటులోకి తెస్తామని ఆర్థిక ఆరోగ్య శాఖా మాత్యులు తన్నీరు హరీష్‌రావు అన్నారు. శుక్రవారం స్థానిక రామన్నపేటలో 50పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన, రెండున్నర కోట్లతో చేపట్టిన చెన్నకేశవ ఆలయం నిర్మాణం ఎస్టీవో కార్యాలయాలను ప్రారంభించారు. అనంతరం జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సభ ప్రాంగణంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కోతలు లేకుండా విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, ఇంటింటికి తాగునీరు అందించిన ఘనత కేసిఆర్‌దేనన్నారు. వృద్దులు వితంతువులకు వికలాంగులకు ఆత్మగౌరవాన్ని పెంచిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. ఆడబిడ్డ ఉన్న ప్రతి తల్లికి కళా ్యణ లక్ష్మి పేరిట కేసిఆర్ కొండంత అండ అందించాలని రాష్ట్రంలో 12లక్షల 74వేల పెళ్ళిళ్ళకు కేసిఆర్ సహాయం అందించా రన్నారు .4 లక్షల మందికి మాట ప్రకారం 2వేల ఫించన్ ఇచ్చింది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. మహిళలు, యువత, కుల వృత్తులు బలపడడానికి కేసిఆర్ కృషి చేస్తున్నారని, ప్రతిపక్షాలకు దిమ్మతిరిగే విధంగా బిఆర్ఎస్ మానిఫెస్టో త్వరలో ప్రజలకు అందు బాటులోకి వస్తుందని అన్నారు. స ంక్షేమ పథకాలకు స్వర్ణయుగం కేసిఆర్ హయాంలో సాగుతుందని అన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ అదికారంలోకి రావడం కాయమని అన్నారు. ఇంటింటికి త్రాగునీరు అందించిన ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ మాత్యులు గుంతకండ్ల జగదీశ్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, పైళ్ళ శేఖర్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ ,టిఆర్ఎస్ మండలాద్యక్షులు మందడి ఉదయ్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అవార్డులు బాధ్యతలను పెంచుతాయి

## -జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఉపేందర్

*అనంతగిరి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :*



అవార్డులు ఉద్యోగుల బాధ్యతలను పెంచుతాయని గొంద్రియాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ మోత్కూరు నరసింహాచారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తల్లాడ శ్రీనివాస్‌రావులు అన్నారు. శుక్రవారం అనంతగిరి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొంద్రియాలలో గణిత శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ జిల్లా ఉత్తమ ఉపాఽ్యాయ అవార్డును అందుకున్న మండవ ఉపేందర్‌కు ఏర్పాటు చేసిన అభినందన సభలో వారు పాల్గొని మాట్లాడుతూ .. పేద మధ్య తరగతి కుటుంబంసంలో జన్మించిన ఉపేందర్ ఉన్నత విద్యలు అభ్యసించి పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించి ఎంతోమంది విద్యార్థులను ప్రయోజకులను చేశారని కొనియాడారు. అవార్డును స్పూర్తిగా తీసుకుని మరింత బాధ్యతతో పని చేయాలన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు ఉపేందర్ నాగమణి దంపతులను పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు ఎం.హరికిషన్, ఎస్ఎంసీ వైస్ చైర్మన్ గోరింల రమణ, మాజీ ఎస్ఎంసీ చైర్మన్ లింగం కృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు నాగజ్యోతి అశోక్‌రెడ్డి, బాలాజీ, లక్ష్మీనరసయ్య, విజయ వెంకటరత్నం, జానకి రాములు, గంధం రంగారావు, మెటికల నాగేశ్వర రావు, ఉపేందర్, బంధువులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జిల్లాలో వైరల్ ఫీవర్స్, డెంగ్యూ జ్వరాలపై డాక్టర్లు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

*ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ:*

జిల్లాలో వైరల్ ఫీవర్స్, డెంగ్యు జ్వరాలపై డాక్టర్లు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ ఆదేశించారు. శుక్రవారం నాడు కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ, డాక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. డెంగ్యూ, జ్వరాలను సమర్థవంతంగా ఎదర్కొనేందుకు జిల్లా పరిధిలోని పిహెచ్‌సిలు, బస్తీ దావఖానాల్లో వ్యాధి నిర్ధారణపరీక్షలు చేసేందుకు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. డెంగీ కేసులు నమోదువుతుండటంతో వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. సీజనల్ వ్యాధిగ్రస్తులకు అవసరమైన చికిత్స అందించడం వ్యాధులు ప్రభలకుండా చర్యలను ముమ్మరం చేయాలన్నారు.

**దవఖానల్లోనే ఏర్పాట్లు...** బస్తీ దవఖానాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, దవాఖానల్లో సీజనల్ వ్యాధులకు సంబంధించి చికిత్స, వ్యాధి, నిర్ధారణ పరీక్షలు వైద్యాధికారులు ఏర్పాట్లు చేశారు. అన్ని పిహెచ్‌సిలలో బస్తీ దవకానల్లో డెంగ్యూ నిర్ణారణ పరీక్షలు చేసేందుకు వైద్యశాఖ ఇప్పటికే కిట్లను సిద్ధం చేసింది. డెంగికేసులు నమోదైన ప్రాంతాల్లో వైద్య అధికారులు ఫీవర్ సర్వేచేయడం దోమల నివారణకు ఎంటమాలజీ విభాగంతో పాటు మున్సిపల్ పంచాయతీ సిబ్బందితో కలిసి యాంటి లార్వా ఫాగింగ్ డ్రైడే వంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మిర్యాలగూడ డిప్యూటీ డిఎంహెచ్‌ఓ తన పరిధిలోని ఏరియా ఆసుపత్రిలలో పర్యటించి మానిటరింగ్ చేయనందుకుగాను షోకాజు నోటీస్ జారీ చేయాలని డిఎంహెచ్‌ఓను కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయిలోదోమల నివారణకు డిపిఓ, మున్సిపల్ కమీషనర్లు తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. డెంగి దోమల నివారణకు యాంటి లార్వా ఫాగింగ్, డ్రైనేజీ కాలువల శుభ్రం నీటి నిలువ లేకుండా చూడడం ఇతర పారిశుధ్య చర్యలు చేయడానికి మున్సిపల్ పంచాయతీ మలేరియా సిబ్బంది కలిసి పనిచేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. చండూరు పిహెచ్‌సి ప్రారంభానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎంహెచ్‌ఓ డా.కొండల్‌రావు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లచ్చు, డిసిహెచ్ఎస్ డా.మాతృ, డిపిఓ విష్ణువర్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# వేములపల్లిలో బిఆర్ఎస్‌లోకి భారీ చేరికలు

### గులాబీ కండువాకప్పి పార్టీలోనికి స్వాగతించిన ఎంఎల్ఎ

*వేములపల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త*

మండల కేంద్రం నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన 200మంది కార్యకర్తలు స్థానిక ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో వేములపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్‌ల ఆధ్వర్యంలో ఎంఎల్ఎ నల్లమోతు భాస్కర్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిని ఎంఎల్ఎ గులాబీ కండువా కప్పి పార్టీలోనికి స్వాగతించారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో దైద రాజు, పెదమాం వినోద్, పుట్టల చిన్న, పుట్టల శ్రీహరి, కోట గోపికృష్ణ, పగడాల నగేష్, బస్క బాలకృష్ణ, దైద మహేందర్, గుడుగంట్ల కిరణ్, కళ్ల శ్రీను, పెరపరాల శ్రీను, దైద సత్యం, కుదురు మురళి, మెరుగు సతీష్, బస్క పరమేష్, దైదా రాంబాబు, పుట్టల శ్రీను, పెదమాం ప్రవీణ్, గుండెపంగు సందీప్, పుట్టల వెంకన్న పాల్వాయి సతీష్, బచ్చలకూరి విజయ్, మొండికత్తి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజా సంక్షేమం కోసం సిఎం కెసిఆర్ అహరి ్నశలు కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు చూసి ఇతర పార్టీల నుంచి కార్యకర్తలు, నేతలు తెరాస వైపు పరుగులు పెడుతున్నారని , దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ



రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేస్తోందన్నారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షమ్ర పథకాల ద్వారా వేములపల్లి గ్రామానికి ఇప్పటివరకు 52కోట్ల 14లక్షల 15వేల 542 రూపాయలు మంజూరు అయ్యాయన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఇరుగు వెంకటయ్య, మాలి ధర్మపాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అమిరెడ్డి శేఖర్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు నాగవెల్లి శంకర్, జడ మట్టయ్య, పుట్టల సైదులు, వల్లపుదాసు కిరణ్, గిరి, మండల మైనారిటీ అధ్యక్షులు షేక్ జావీద్; వార్డు సభ్యులు గుండెబోయిన లక్ష్మయ్య, ఉగ్గే మునీశ్వర్, తోట సైదులు, మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి దైదా జాన్సన్, పగడాల రవి, నకిరెకంటి కిషోర్, పుట్టల పాల్, దుర్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన తండాలలో అభివృద్ధి చేసిన ఘనత కెసిఆర్‌దే

*మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త*

సంక్షేమం కోసం సిఎం కెసిఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమశాఖమంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ నియోజకవర్గంలో మంత్రి సత్యవతిరాథోడ్ పర్యటించారు. దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాల్లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గిరిజనుల అభ్యున్నతి కోసం 3146 అదివాసి గూడేలు , తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత కెసిఆర్‌కే దక్కిందన్నారు. వాటిని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకపోయేందుకు 2వేల కోట్లతో బిటి రోడ్డుల నిర్మాణం చేపట్టారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా జనాభా ధామాషా ప్రకారం 6శాతం ఉన్న గిరిజనుల రిజర్వేషన్‌లను 10శాతానికి పెంచింది కెసిఆర్ అని గుర్తు చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలను తప్పుదారి పట్టించేందుకు ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో 700 మించి పెన్షన్ అమలు చేయలేని వారు తెలంగాణలో మాత్రం 4వేలు ఇస్తామనడం ప్రజలను మోసం చేయడమేనన్నారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలోనే పేదలకు మేలు జరుగుతుందన్నారు.

### పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి

రూ.90లక్షల నిధులతో ఏర్పాటు కానున్న గాంధీనగర్-కల్లేపల్లి బిటి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి సత్యవతిరాథోడ్ శంకుస్థాపన చేశారు. రూ.4.20కోట్ల నిధులతో దామరచర్ల శివారులో ఏర్పాటు చేయనున్న గిరిజన బాలుర గురుకుల పాఠశాల నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం అడవిదేవులపల్లి మండలంలోని ఉల్సాయిపాలెం నుండి బంగారికుంట తండాకు రూ.6.75 కోట్లతో నిర్మించనున్న బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన, గాంధీనగర్ నుండి తాటిచెట్టుతండా వరకు రూ.2.52 కోట్లతో నిర్మించనున్న బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన,



బంగారిగడ్డతండా,ఉల్సాయిపాలానికి కోటి 35లక్షలతో నిర్మించనున్న బిటి రోడ్డు నిర్మాణం పనులు, 1కోటి 80లక్షలతో బంగారికుంటతండా నుండి చింతచెట్టుతండా వరకు నిర్మించనున్న బిటి రోడ్డు నిర్మాణ పనులకు రూ.20లక్షల నిధులతో బంగారికుంటతండాలో ఏర్పాటు కానున్న నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు, అడవిదేవులపల్లి గ్రామం నుండి బాల్నెంపల్లి వరకు రూ.4.05కోట్ల నిధులతో నిర్మించనున్న బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం అడవిదేవులపల్లి మండలకేంద్రంలో జనసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు సిఎం కెసిఆర్ సహాయ సహకారాలతో ముందుకు దూసుపోతున్నారని తెలిపారు. అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే తిరిగి బిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టం కట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మిర్యాలగూడ ఎఎంసి చైర్మన్ బైరం బుచ్చయ్య, వైస్‌చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, జడ్‌పిటిసిలు లలితహాతిరాం, కుర్ర లక్పతి, ఎంపిపిలు ధీరావత్‌నందిని, బాలు నాయకులు, చిట్టిబాబునాయక్ పాల్గొన్నారు.

## స్టీల్ బ్యాంకుల ఏర్పాటు ఎంతో ఉపయోగం


*మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త*



మహిళలు అర్థికంగా బలపడేందుకు స్టీల్ బ్యాంకుల ఏర్పాటు ఎంతో ఉపయోగపడుతాయని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. పట్టణంలోని షాబునగర్, 6వ వార్డు ఇందిరమ్మకాలనీలోని మైసమ్మగుడి ఎదురుగా స్టీల్ బ్యాంకులను చైర్మన్ భార్గవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళలకు ఉపాధి కల్పించడంతో పాటు ప్లాస్టిక్‌ను నిషేదించడంలో భాగంగా పురపాలకశాఖ అధ్వర్యంలో భర్తన్ బ్యాంకులను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. పొదుపు సంఘాల మహిళలు నిర్వహించే స్టీల్ బ్యాంక్ ద్వారా ఫంక్షన్లకు ప్లేట్లు, గ్లాసులు అద్దెకు ఇచ్చి వారు అర్థికంగా బలపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ కరుణాకర్, మెప్మా డిసిఎం శివాజీ, మెప్మా టిసిఎం బక్కయ్య, కౌన్సిలర్లు సాధినేని స్రవంతిశ్రీనివాస్‌రావు, ఉదయ్‌భాస్కర్, నాయకులు అమృతం సత్యం, జవహార్‌బాబు, సిఐఒ వెంకటేశ్వర్లు, టిఎల్ఎఫ్ ప్రతినిధులు, రిసోర్స్‌పర్సర్లు తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ టిక్కెట్‌ను గిరిజనులకు కేటాయించాలి

*మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త*



మిర్యాలగూడ అసెంబ్లీ స్థానాన్ని గిరిజనులకు కేటాయించాలంటూ అఖిలపక్ష గిరిజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తెలంగాణ ట్రైబల్ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు నేనావత్ సిపాయినాయక్, అదివాసి గిరిజన కాంగ్రెస్ నాయకుడు అడావత్ నాగునాయక్‌లు మాట్లాడుతూ నియోజకవర్గంలో గిరిజనులు అత్యధికంగా ఉన్నారని, రాజకీయ పార్టీల అభ్యర్థుల గెలుపు ఓటములను నిర్ణయించే శక్తి గిరిజనులకు ఉందన్నారు. గిరిజనులకు సముచితస్థానం కల్పిస్తామని హామీలు ఇస్తున్న రాజకీయ పార్టీలు తీరా ఎన్నికలు సమీపించే సరికి గిరిజనులకు మొండి చేయి చూపుతున్నారన్నారు. మిర్యాలగూడ స్థానంలో గిరిజనులు నిలబెడితే అదరూ ఏకతాటిపై ఉండి గెలిపించి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో కల్లేపల్లి సర్పంచ్ జనార్థన్‌నాయక్, లింగానాయక్, నెహ్రూనాయక్ తదితరులు పాల్గొన్నారు.




## మాడ్గులపల్లి మండల కాంగ్రెస్ నూతన కమిటీ నియామకం

*మాడ్గులపల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త*







మిర్యాలగూడ నియోజకవర్గం మాడ్గులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడు, మండల కార్యనిర్వాహక అధ్యక్షులను నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ ఉత్తర్వులు జారీ చేశారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్ ఉత్తర్వులు జారీ చేశారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ నాయక్, మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా నూతన కమిటీలను ఏర్పాటు చేయడం చర్చనీయాంశంగా మారింది. మాడ్గులపల్లి మండల కమిటీ అధ్యక్షుడుగా గడ్డం వేణుగోపాల్ రెడ్డి, మండల కార్యనిర్వాహక అధ్యక్షులుగా పుల్లెంల నర్సింహా, వేములపల్లి మండల అధ్యక్షులుగా మాలి కాంతారెడ్డి, మండల కార్యనిర్వాహక అధ్యక్షుడుగా తమ్మడబోయిన రామయ్య, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడుగా మాడ్గులపల్లి మండలం కుక్కడం గ్రామానికి చెందిన బట్టు మాధవరెడ్డిలను నియమిస్తూ ఉత్తర్వులను జారీచేశారు. ఈసందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ నూతన కమిటీల నియమాకలు తక్షణమే అమల్లోకి వస్తాయని నూతనంగా నియమించబడిన బ్లాక్ పట్టణ, మండల కమిటీల అధ్యక్షులు కార్యనిర్వాహక అధ్యక్షులు సమిష్టి కృషితో త్వరలో జరగనున ్న అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి గెలుపుకు కృషిచేసి మిర్యాలగూడ గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురవేసేందుకు కృషి చేయాలని కోరారు.

## మంత్రి సత్యవతి రాథోడ్‌కు ఘన స్వాగతం

*త్రిపురారం,29 సెప్టెంబర్,ప్రభాతవార్త:*



రాష్ట్ర గిరిజన సంక్షేమ అభివృద్ధిశాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌కు మండల కేంద్రంలో శుక్రవారం ట్రైకార్‌చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. దేవరకొండ నియోజకవర్గంలో పర్యటన ముగించుకుని మిర్యాలగూడ నియోజకవర్గం పర్యటనకు వెళుతున్న ఆమెకు పుష్పగుచ్చాలతో స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ ధనావత్ జయరాం నాయక్ ,నాయకులు రామచంద్రయ్య, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పామోజు వెంకటాచారి, ఏఎంసి డైరెక్టర్ తిక్కనబోయిన నాగరాజు యాదవ్, బైరం కృష్ణ,బాతుకు నాగయ్య,తదితరులు ఉన్నారు.

## జిల్లా రైతుబంధు సమితి సభ్యులుగా శ్రీనివాస్‌రెడ్డి

*త్రిపురారం,29 సెప్టెంబర్,ప్రభాతవార్త:*



జిల్లా రైతుబంధు సమితి సభ్యులుగా మండల కేంద్రానికి చెం దిన అనుముల శ్రీనివాస్‌రెడ్డి ఇటీ వల నియమితులయ్యారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే నోముల భగత్, నిడమనూరు ఏఎంపి చైర్మన్ మర్ల చంద్రారెడ్డిలు ఆయనకు శాలువాలు కప్పి అభినందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# రెండవ విడత గొర్రెలుపంపిణీ చేయాలని ధర్నా

ప్రభాతవార్త సూర్యాపేట

రాష్ట్ర ప్రభుత్వం యాదవులకు రెండవ విడత గొర్రెలు పంపిణీ చేయాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయం ముందు గొర్రెలమేకల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఆ సంఘం రాష్ట్ర సహాయకార్యదర్శి బొల్లం అశోక్ , జిల్లా ప్రధానకార్యదర్శి వీరబోయిన రవి మాట్లాడుతూ డిడిలు చెల్లించిన ప్రతి ఒక్కరికి గొర్రెలు పంపిణీ చేయాలని కోరారు. అప్పులు తెచ్చి గొర్రెల పెంపకందారులు డిడిలు చెల్లించగా నెలలతరబడి పంపిణీ చేయకపోవడంతో ఎదురుచూస్తున్నారని తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరుగుతున్నాయన్నారు. గొర్రెల పంపిణీలో రాజకీయ జోక్యం లేకుండా అర్హులందరికీ అందచేయాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని యాదవులందరికీ పథకాన్ని వర్తింపచేయాలన్నారు. అనంతరం ఎఎ సుదర్శన్‌రెడ్డికి వినతిపత్రం



అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు లింగయ్య, వినయ్‌యాదవ్, శ్రీనివాస్, సైదులు, తిరుమలయ్య, ఐలయ్య, వెంకన్న, సంజీవని, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా పకడ్బందీగా రూపొందించాలి

ప్రభాతవార్త సూర్యాపేట

జరగబోయే సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు ఓటర్ల జాబితా కీలకమని తుది ఓటర్ల జాబితా పకడ్బందీగా రూపొందించాలని ఓటరు జాబితా పరిశీలకురాలు కె.నిర్మల సూచించారు. కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం విఆర్ఒ, ఎఈ, ఆర్ఒలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఓటర్ల నమోదు, తొలగింపులు మార్పులు, చేర్పుల దరఖాస్తులపై నాలుగు నియోజకవర్గాల్లోని మండలాల వారిగా ఆమె పరిశీలించారు. ఓటర్ల జాబితా రూపొందించడంలో పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దన్నారు. ఓటర్ల జాబితాకు సంబంధించిన రికార్డులన్ని తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. జిల్లాలో



2023 అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్నవారందరికీ ఓటు హక్కు కల్పించాలని సూచించారు. జిల్లా ఎన్నికల అధికారి వెంకట్రావు మాట్లాడుతూ ఫాం 6,7,8 దరఖాస్తులకు సంబంధించి సత్వరమే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఎన్ని దరఖాస్తులు అందాయో తెలియచేశారు. ఓటర్ల జాబితాల్లో పొరపాట్లు లేకుండా పరిశీలిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సిహెచ్ ప్రియాంక, వెంకటరెడ్డి, ఆర్డీఒలు సూర్యనారాయణ, జగదీశ్వర్‌రెడ్డి, తహశీల్దార్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లోనే మహిళా రిజర్వేషన్ అమలు అయ్యేలా చూడాలి

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:

రానున్న ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు అయ్యేలా చూడాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అక్టోబర్ 5న డిల్లీలో జరిగే ర్యాలీని జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలో జీపు జాత వివిధ మండలాలు సంచరిస్తూ మండల కేంద్రానికి చేరుకుంది ఈ సందర్భంగా 19 రోజుల నుండి అంగన్వాడీ టీచర్ల నిరవధిక సమ్మె ఈ నెల 28 నుండి మధ్యాహ్న భోజనం కార్మికులు, గత నాలుగు రోజులుగా ఆశా వర్కర్ల సమ్మె చేస్తుండగా వారికి పూర్తి మద్దతు తెలిపి మాట్లాడుతూ 2014 ఎన్నికల ముందు బీజేపీ హామీ ఇచ్చింది తప్ప 9 సంవత్సరాలు ఇచ్చిన హామీని అమలు చేయలేదన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మహిళా బిల్లును ఎన్నికల కోసం ప్రవేశపెట్టిందని ఆరోపించారు. మహిళా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గద్దె దిగేంతవరకు పోరాడాలని, అంగన్వాడి ఆశ, మధ్యాహ్నం భోజన కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం స్పందించి చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్



చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మేఘన బోయిన సైదమ్మ, ఉపాధ్యక్షురాలు మద్దెల జ్యోతి, సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు, అంగన్వాడి టీచర్స్ జిల్లా కన్వీనర్ బొలిశెట్టి బాస్కర్ అమ్మ, మంజుల జానీ మేగం, ఆశ వర్కర్ల సంఘం జిల్లా కన్వీనర్ నగరకంటి కవిత, గోవర్ధన్, అమ్మ రణ, సుజాత, కనకమ్మ, మధ్యాహ్న భోజనం కార్మికులు అమ్మని శ్రావణి, మానస, సరస్వతి వెంకటమ్మ, సాలమ్మ, పాల్గొన్నారు.

## పాత మున్సిపల్ భవనం ఆవరణంలో కొత్త మున్సిపల్‌కు శంకుస్థాపన

ఆలేరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:

పాత మున్సిపల్ బవనం ఆవరణంలోనే కొత్త మున్సిపల్ టీయుఎఫ్ఐడీసీ మూడు కోట్ల రూపాయల నిదులతో నూతన మున్సిపాలిటీ భవనమును శంకుస్థాపనకు, వెజ్‌నాన్ వెజ్ మార్కెట్ వద్ద 1 కోటి రూపాయలతో స్ట్రాం వాటర్ డ్రైనేజ్ నిర్మాణం, పట్టణంలో మెయిన్‌రోడ్డు 3 కోట్లతో ఇరువైపులా సీసీ నిర్మాణం, రఘునాథపురం ఫ్లైఓవర్ ఎగ్జిట్ వద్ద జంక్షన్ నిర్మాణం 25 లక్షలు, 8 వార్డులో స్ట్రాం వాటర్ డ్రైనేజ్ నిర్మాణం 69 లక్షలు 11 లక్షలు వివిధ వార్డులలో సో వాటర్ డ్రైనేజీలు శంకుస్థాపన చేస్తారని అనంతరం పాత మున్సిపల్ భవనం ఆవరణంలో సమావేశంకు ముఖ్యఅతిథిగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వం విప్ గొంగిడి సునీత, డీసీసీబీ చైర్మన్ టెస్కాబ్ వైస్ గొంగిడి మహేందర్‌రెడ్డి హాజరవుతారని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య విలేకర్ల సమావేశంలో తెలిపారు. ఈ



సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మాజీ పట్టణ అధ్యక్షులు మొరిగాడి వెంకటేష్, ఏఎంసీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, మాజీ సర్పంచ్ దాసి సంపత్, ఎండీ ఫయాజ్, వినయ్, ఎస్‌కే మహమ్మద్, జింకల భరత్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జెడ్‌పీ వైస్ చైర్మన్ వెంకట్‌నారాయణగౌడ్‌కు పరామర్శ

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:

ఆత్మకూర్‌ఎస్ మండల కేంద్రంలో బొప్పారం గ్రామం నందు ఇటీవల కాలంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు సూర్యాపేట జిల్లా జెడ్‌పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకట్‌నారాయణగౌడ్ తల్లి గోపగాని వీరభద్రయ్య ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందగా వారి చిత్రపటానికి పూలమాల వేసి వారి కుటుంబాన్ని పరామర్శించి వారి తల్లి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించి ఓదార్చిన సూర్యాపేట పాస్టర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర క్రైస్తవ నాయకులు, సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ గోపగాని శ్రీరాములుగౌడ్ తండ్రి, తల్లి వీరభద్రమ్మ మృతి కుటుంబానికి తీరనిలోటని అన్నారు. ఈ కార్యక్రమంలో చార్లెట్ హోం వ్యవస్థాపకులు జాటోద్ దేవిడ్ రాజు, చివ్వెంల మండల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గుగులోత్ బాలాజీ, నాయక్, ఆత్మకూర్‌ఎస్ మండల సీనియర్ దైవజనులు డా. జలగం జేమ్స్ డా. పంది మార్క్, పాస్టర్ పివి జోయాజ్, పాస్టర్ తాడంకి కిరణ్‌బాబు, కొమ్ము హోసన్నా తదితరులు పాల్గొన్నారు.




## లక్ష్మీనరసింహ ఆలయంలో శ్రీసుదర్శనహోమం

సూర్యాపేట, సెప్టెంబర్29, ప్రభాతవార్త:



శ్రీఉండ్రుగొండ లక్ష్మీనరసింహ ఆలయంలో బాధ్రపదమాస పౌర్ణమిసందర్భంగాశ్రీసుదర్శనహోమం శాస్త్రోక్త ంగాజరిగినది. రోజు హోమకార్యక్రమములో సూర్యాపేట జిల్లా సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి శ్రీవాణి కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. ఈప్రదేశము చాలా రమణీయంగా ఉందనియు, ఎక్కడయితే కొండలమధ్య కోనేరు ఒడ్డున గుడి ఉంటుందో దానిని క్షేత్రమని పెద్దలు చెబుతారని, ఇక్కడ శ్రీసుదర్శనహోమంలో పాల్గొని దైవదర్శనం చేసుకొన్న తరువాత మనస్సు కెంతో ప్రశాంతత చేకూరినదని, అన్నారు. వారిని ఆలయకమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు.

## అనాధ పిల్లలకు ఆర్థిక సాయం అందజేత

మోతె, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:



మండలంలోని శ్రీ వెంకటేశ్వర విద్యాసంస్థల కరస్పాండెంట్ కుమారుడు పాఠశాల డీన్ మహమ్మద్ అజారుద్దీన్ జన్మదినం సందర్భంగా శుక్రవారం తల్లిదండ్రులు కోల్పోయిన అనాధ పిల్లలకు రూ.5000 ఆర్థిక సహాయంతో పాటు దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జానీ మియా మాట్లాడుతూ తల్లిదండ్రులను కోల్పోయిన మామిళ్లగూడెం గ్రామానికి చెందిన జస్వంత్, విబులాపురం గ్రామానికి చెందిన షేక్ సాహెరా, అనే ఇద్దరు చిన్నారులు తల్లిదండ్రులను కోల్పోవడంతో వారికి ఉచిత విద్యతో పాటు పాఠ్యపుస్తకాలు అందజేస్తామని తెలిపారు. అనంతరం దురాజ్‌పల్లి అనాధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలో 100 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సఫియా , వైస్ ప్రిన్సిపల్ షేక్ జలాల్, డైరెక్టర్లు సయ్యద్ మియా, ఆజాద్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దొంగలను పట్టుకున్న గ్రామస్తులు

మోతె, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:



చెత్త కాగితాలు ఏరుకోవడానికి వచ్చి ఇళ్లలో ప్రవేశించి వస్తువులను దొంగలిస్తున్న ముఠాను పట్టుకున్న సంఘటన మండల పరిధిలోని హుస్సేనాబాద్ గ్రామంలో శుక్రవారం చో టు చేసుకుంది. గ్రామస్తులు తె లిపిన వివరాల ప్రకారం నలుగురు వ్యక్తులు ట్రాలీ ఆటో వేసుకొని గ్రామంలో చెత్త ఏరుతూ ఇళ్లలో ఎవరూ లేనిది గమనించి, వారికి కనిపించిన వస్తువులు బిందెలు, గిన్నెలు, వైర్లు దొంగలించి ఆటోలో వేసుకుని వెళ్తుండగా గ్రామస్తులు పట్టుకొని గట్టిగా నిలదీశారు. మీరు ఎక్కడి నుంచి వచ్చారు అని అడగగా సరైన సమాధానం చెప్పకపోవడంతో వారిని స్థానిక పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కారానికై ఎమ్మెల్యేకు వినతి

**భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :**

భూధాన్‌పోచంపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వంట చేసే కార్మికులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న కార్మికులకు చెల్లించకపోవడంతో మధ్యాహ్నం కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికే పాఠశాలలో లక్షల రూపాయలలో అప్పులు తీస విద్యార్థులకు వంట చేస్తూ తెచ్చిన అప్పులకు వడ్డీలను చెల్లిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెరిగిన వేతనాలను అమలు చేస్తూ వారికి పెండింగ్ బిల్లులను చెల్లించాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులు రాక అనేక ఇబ్బందులు పడుతూ అప్పులు కట్టలేక ఇంట్లో ఉన్న వస్తువులను అమ్మి డబ్బులు తీసుకువచ్చి విద్యార్థులకు వం చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో గొప్పగా పాఠశాలలో విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తుందని, ప్రచారం



కోసమే అని, అప్పులు తెచ్చి పెట్టేది మధ్యాహ్న భోన కార్మికులైతే గొప్పలు చెప్పుకునేది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమేనని అన్నారు. వారికి ఈఎస్ఐ సౌకర్యం, పీఎఫ్ సౌకర్యం, ప్రమాద భీమా సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలని, వారికి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ. 26వేలు ప్రభుత్వం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, మధ్యాహ్న భోజన కార్మికులు వెంకటమ్మ, భూలక్ష్మి, జ్యోతి, సరస్వతి, సలమ్మ, శివమ్మ, భాగ్య, కవిత, యాదమ్మ, విజయ, సుజాత, యశోద పాల్గొన్నారు.

## చీకటి మామిడి రజకులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**బొమ్మలరామారం, ప్రభాతవార్త :**

యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం చీకటిమామిడి గ్రామంలో స్మశాన వాటిక భూ వివాదంలో వారం రోజుల క్రితం రజకులపై దాడి చేసిన ముదిరాజ్ కులస్తుల విషయం గ్రామ అధ్యక్షుడు జూపల్లి జంగయ్య ద్వారా విషయం తెలుసుకున్న తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోపి రజక స్పందిస్తూ శుక్రవారం గ్రామ కూడలి వద్ద బైఠాయించి న్యాయం చేయాలని కోరారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితులకు సరైన న్యాయం జరగాలని ఎస్పైను కోరారు. అదేవిధంగా స్మశాన వాటిక భూ విషయంలో తహసిల్దార్‌ను కలిసి భూమిని సర్వే చేయించి రజకులకు న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రంలో రజక కులస్తులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సౌత్ జోన్ కన్వీనర్ గోలనుకొండ భాస్కర్ మాట్లాడుతూ .. చీకటి మామిడి రజక కులస్తులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ స్మశాన వాటిక భూ వివాదాన్ని పరిష్కరించాలని కోరారు. జిల్లా



అధ్యక్షురాలు బండిరాల సుశీల, బొమ్మలరామారం పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాంబరాజుకుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంపల్లి జంగయ్య, బీబీనగర్ మండల అధ్యక్షుడు గాండ్ల అశోక్, ఆలేరు మండల అధ్యక్షుడు మామిడాల సోమయ్య, చీకటిమామిడి గ్రామ రజక కులస్తులు, కొలనుపాక గ్రామ రజక నాయకులు, వివిధ గ్రామరజక నాయకులు హాజరయ్యారు.

## బీజేపీ పార్టీ బలోపేతాకి కృషి చేయాలి

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని జెయం ఫంక్షన్ హాల్‌లో మండల పార్టీ అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ అధ్యక్షతన మండల ప్రవాస్ యోజన కార్యక్రమ ముఖ్యఅతిథి మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల సమయం ఆసన్నమైందని శక్తి కేంద్రం ఇన్చార్జులు, బూతు అధ్యక్షులు, వివిధ మోర్చా నాయకులు, కార్యకర్తలు పార్టీకి సమయం ఇచ్చి పార్టీ బలోపేతం కోసం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి డొంకన రాజు గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు, ఆకుల రమేష్, మండల ప్రధాన కార్యదర్శులు మేకల శ్రీనివాస్, పెండెం నరసింహులు, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బోరెడ్డి



పురుషోత్తం రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బొల్లు నరసింహ యాదవ్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దయ్యాల కుమార్,, సీనియర్ నాయకులు శత్రు నాయక్, సర్పంచులు పడాల వనిత శ్రీనివాస్, యాట పెంటయ్య, జెక్కుల వెంకటేష్, దేవేందర్ నాయక్, బీజేవైఎం ఆలేరు నియోజకవర్గం కన్వీనర్ నరేందర్ నాయక్, శక్తి కేంద్రం ఇంచార్జీలు, బూతు అధ్యక్షులు, వివిధ మోర్చా అధ్యక్ష, కార్యదర్శులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

## బతుకమ్మ ఘాట్ నిర్మాణానికి భూమి పూజ

**వలిగొండ ప్రభాతవార్త:**



మండలంలోని మొగిలిపాక గ్రామంలో భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి సీడీపీ నిధులు రూ.3 లక్షలతో నిర్మించ తలపెట్టిన బతుకమ్మ ఘాట్‌ను శుక్రవారం మత్స్యగిరి గుట్ట మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్‌రెడ్డి భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కిరణ్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి అడిగిన వెంటనే నిధులు మంజూరి చేస్తున్న ఎమ్మెల్యే పైళ్లకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలంతా ఎమ్మెల్యే పైళ్లకు మద్దతుగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నర్సింహ, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బిక్షపతి, పాల సంఘం చైర్మన్ సత్తయ్య, మాజీ సర్పంచ్ శంకరయ్య, మాజీ ఎంపీటీసీ మొగిలిపాక రమేష్, విష్ణు, అనసుయ్య, సత్యరాములు, ముద్దసాని శకుంతల తదితరులు పాల్గొన్నారు.

## కోతులను కొట్టబోయి విద్యుత్ షాక్‌కు గురియై వ్యక్తి మృతి

**వలిగొండ ప్రభాతవార్త:**

మండలంలోని మునగాల తుర్కపల్లి గ్రామంలో మర్రి రోషయ్య(43) శుక్రవారం ఉదయం తన ఇంటి డాబాపైకి కొతులు రాగా వాటిని వెల్లగొట్టె క్రమంలో కర్రతో కొట్టగా దాబాపై నుండి వెళ్లిన 11కేవీ వైర్‌కు పచ్చికట్టె తాకి ఆ విద్యుత్ షాక్‌కు గురియై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించి మృతుని భార్య మర్రి పార్వతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాపుతన చేస్తున్నట్లు ఎస్ఐ పెండ్యాల ప్రభాకర్ తెలిపారు.

## ఎమ్మెల్యేకు నెట్వర్క్ ఉద్యోగుల వినతి

**భువనగిరి ప్రభాతవార్త:**



తెలంగాణ నెట్వర్క్ ఉద్యోగుల సంఘం స్థానిక ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డిని మార్యదపూర్వకంగా కలిసి వారి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. జనరల్ సెక్రెటరీ కాయితి రామణారెడ్డి, పబ్లిసిటీ సెక్రటరీ రాపోలు నాగరాజు, జాయింట్ సెక్రెటరీ నందిపాటి ప్రేమానందం, కమిటీ సభ్యులు ప్రదీప్, నవీన్, శంకర్, సైదులు, రాజు పాల్గొన్నారు.




## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

**మోత్కూరు, ప్రభాతవార్త :**

మోత్కూరు మండలం రాగిబావి గ్రామానికి చెందిన రైతు జినుకల ఐలయ్య (48) అప్పుల బాధతో శుక్రవారం తన పత్తి చేలోకి వెళ్ళి పత్తి చేసు కోసం తెచ్చిన (మనో) పరుగుల మందులు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు ఆయనను మోత్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో ప్రైవేటు వాహనంలో భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స చేస్తుండగా ఐలయ్య మృతిచెందారు. కాగా ఐలయ్య ఆరు ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకుని పత్తి సాగు చేస్తున్నారు. అప్పుల బాధకు తట్టుకోలేకనే ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆయన కుటుంబసభ్యులు తెలిపారు.

## గ్రామాల్లో శుభ్రత పాటించి ప్రజలను చైతన్య పరచాలి



**తుర్కపల్లి ప్రభాతవార్త:**

గ్రామాల్లో శుభ్రత పాటించి ప్రజలను చైతన్య పరచాలని ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. శుభ్రత విషయంలో ప్రజలను చైతన్య పరచి, మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రతి గృహంలో పరిశుభ్రత పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీఓ సరిత, ఎంపీటీసీలు బోరెడ్డి వనజ హనుమంత రెడ్డి, గిద్దె కరుణాకర్, సర్పంచ్ పడాల వనిత శ్రీనివాస్, ఎంపీఓ వెంకటశ్వర్లు, కార్యాలయ పర్యవేక్షకులు ఇన్నారెడ్డి, ఏపీఓ నరసయ్య, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోషకాలు ఉండే చిరుధాన్యాలు, ఆకుకూరలు తీసుకోవాలి

**వలిగొండ ప్రభాతవార్త:**



తకుకవ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే చిరుధాన్యాలు, ఆకుకూరలు, సమతుల ఆహారం, అన్నం, పప్పు, గుడ్లు, పాలు తీసుకోవాలని జిల్లా శిశు సంక్షేమ అధికారిని అన్నపూర్ణ అన్నారు. శుక్రవారం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ రామన్నపేట, వలిగొండ వర్కట్ పల్లి సేక్టర్ లెవల్ పోషణమాసం కార్యక్రమం నాగారం గ్రామాంలోని అంగన్వాడీ కేంరదంలో నిర్వహించిన పోషన్ పక్కాడా కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని, మాట్లాడుతూ.. గర్భం దాల్చిన దగ్గర నుండి బిడ్డి పుట్టిన 2 సంవత్సరాల మంచి పోషకాలు తీసుకోని పిల్లల ఆరోగ్యానికి పూనుకోవాలని సూచించారు. సామూహిక సీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ శాగంటి శైలజ, ఏసీడీపీఓ సమర మిర్జ, పోషన్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ రజాక్, సూపర్‌వైజర్ ధనమ్మ, కే.యశోధ, పంచాయతీ సెక్రటరీ ఆశ్విని, అంగన్వాడీ టీచర్లు అనురాధ, ప్రేమలత, స్వప్న, రామనర్సమ్మ, సుస్మిత, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీరుక్మిణీ సత్యభామ శ్రీవేణుగోపాలస్వామి కళ్యాణ మహోత్సవం

మేళ్ళచెరువు సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహాసిమెంట్ శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో గల శ్రీవారి కళ్యాణ మండపంలో శుక్రవారం శ్రీమత్ భాగవత సప్తాహం, హవనం, ప్రవచనం ముగింపు కార్యక్రమాల సందర్భంగా శ్రీరుక్మిణీ సత్యభామ శ్రీ వేణుగోపాలస్వామి కళ్యాణమ హో త్స వ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. శ్రీవిష్వక్సేన ఆరాధన, పుణ్యహావచనం, యజ్ఞో పవేత ధారణ, రక్షాబంధనం, పాద ప్రక్షాళన, పట్టు పీతాంబరాల సమర్పణ, మహా సంకల్ప పఠనం, జిల్లకర బెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాల, నివేదన సమర్పణ, మంగళ హారతులు, కుంభప్రోక్షణ, విశేష అభిషేకములు, అర్చనలు, గుడిసేవలు, ఆశీర్వచనములు, పల్లకీసేవలు కన్నులపండువగా జరిగాయి. ఈ



కార్యక్రమాలలో రామానుజదాసులు డా. జూపల్లి రామేశ్వరరావు, శ్రీకుమారి, వినోద్‌రావు భార్గవి, రంజీత్‌రావు రాజీత, రామూరావు మేఘన, శ్యామూరావు ఐశ్వర్య, మునగాల రామమోహన్‌రావు అరుణ, నేపాల్ శ్రీకృష్ణమాస్వామి, మధు సూదనాస్వామి, యరబెల్లి మురళీధర్‌రావు పటేల్, నందనమూడి శ్రీనివాసరావు అనురాధ, గుడిపూడి సుధాకర్‌రావు అరుణ, కాచవరపు బాబూరావు నిర్మల, రాజనాల జగన్నాధరావు సుజాత, ముడుంబై నర్సింహరంగాచార్యులు, శ్రీమన్నారాయణచార్యులు, వెంకటప్రసాదాచార్యులు, వాసుదేవాచార్యులు, డాక్టర్ నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, రాముతోపాటు పెద్ద సంఖ్యలో వేదపండితులు, చినజీయర్‌స్వామి శిష్యబృందం, పరిశ్రమ అధికారులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీ స్త్రీల సంపూర్ణ ఆరోగ్యం కోసం పంపిణీ చేస్తున్న పౌష్టికాహార కిట్లను సద్వినియోగం చేసుకోవాలని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్‌జయబాబు, మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డిలు కోరారు. ముఖ్యమంత్రి కెసిఆర్ గర్భిణీ మహిళల ఆరోగ్య పరిరక్షణకు పంపిణీ చేసే పౌష్టికాహార కిట్లలోని పదార్థాలతో మహిళలు రక్తహీనతను నివారించుకొని రక్తశాతాన్ని పెంచుకోవచ్చన్నారు. వైద్యాధికారి పున్న నాగిని మాట్లాడుతూ స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి 13 వారాల నుండి 26 వారాల గర్భిణీ మహిళలకు 48 కిట్లు రాగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే ఈ పదార్థాలను ఏ విధంగా ఉపయోగించాలో గర్భిణీ మహిళలకు వివరించారు. ఈ



కార్యక్రమంలో గ్రంధాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ గుర్రం మార్కండేయ, మత్స్యసహకార సంఘం చైర్మన్ పేరబోయిన వీరయ్య, బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి పెద్దసైదులు, కోమరాజు వెంకట్, సూపర్‌వైజర్లు శ్యాంసుందర్‌రెడ్డి, జయమ్మ, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది జిఎం నర్సయ్య, యశోద, పుష్పావతి, సునీత, రేణుక, జ్యోతి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ ధ్యేయం

త్రిపురారం,29సెప్టెంబర్,ప్రభాతవార్త:

తెలంగాణలో ఆస్థిత్వంకొరకు కొట్లాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో సుస్థిరత ,అభివృద్దే ఎజెండా ప్రభుత్వం పనిచేస్తుందని , గ్రామీణ ప్రాంతాల మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ ధ్యేయం అని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్, జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, నిడమనూరు ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డిలతో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యేక ప్రణాళిక భవిష్యత్ విజన్‌తో కోట్లాది రూపాయల ప్రత్యేక అభివృద్ధి నిధులు కేటాయించారని , ఇందులో భాగంగానే 5.65కోట్ల రూపాయలతో సుమారు 14.5 కిలోమీటర్ల మేర దుగ్గేపల్లి, గుంటిపల్లి వయా జి అన్నారం, అప్పలమ్మగూడెం-దొంక తండా,రాగడప-కాపువారిగూడెంలలో బిటి రోడ్డు పనులను , అదేవిదంగా రాజేంద్రనగర్ నూతన గ్రామపంచాయతీ భవనం, బొర్రాయిపాలెం ,లోక్యాతండా,రూప్లతండా,లక్పతి తండా,సత్యంపాడుతండాలలో నిర్మించిన సిసి రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ప్రజా ప్రతినిధులు,



పార్టీ నాయకులు, కార్యకర్తలు ,శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు బి.నరేందర్, పామోజు వెంకటాచారి, డిసిసిబి డైరెక్టర్ ధనావత్ జయరాంనాయక్,ఎంపిటిసి రమాదేవి,సర్పంచులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, చిలుక స్వప్న, గుండ్లపల్లి సునీత,సుశీల్ నాయక్,హనుమంతు నాయక్,ధనావత్ బాజు ,జయరాంనాయక్ ,రేపూరి వెన్నెల , మంగత నాయక్, చెవుల రామయ్య, ఆర్ఎస్ఎస్ జిల్లా డైరెక్టర్ శ్రీనివాస్‌రెడినడ, ఏఎంసి డైరెక్టర్లు తిక్కనబోయిన నాగరాజు యాదవ్, దైద రవి, నాయకులు రాంచంద్రయ్య, కామర్ల జానయన, బైరం కృష్ణ,రాయనబోయిన వెంకన్న, రేపూరి కోటయ్య, సైదులు, వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ అర్చక స్వామికి ఘన సన్మానం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ అర్చక స్వామి చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మకు నవరాత్రుల వినాయక విగ్రహ దాత కుటుంబం ఘనంగా సత్కారం చేశారు. గురువారం రాత్రి పూజల ముగింపు సందర్భంగా పాల్గొన్న భక్తుల సమక్షంలో అర్చక స్వామికి సన్మానం చేసి ఆశీర్వాదం పొందరు. నంగునూరు సత్యనారాయణ, జగదాంబ, నంగునూరు రాజు, రితిక, నంగునూరు సోమయ్య, ప్రణవి, చిన్నారులు ఉన్నారు.



## మహిళ అదృశ్యం కేసు నమోదు

త్రిపురారం,29సెప్టెంబర్,ప్రభాతవార్త:



మహిళ అదృశ్యమైన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని లోక్యతండాకు చెందిన రమావత్ జ్యోతి(35) మిర్యాలగూడ మండలం అన్నారం గ్రామ పంచాయతీ పరిధిలోని గద్దగుండు తండాలో బాధితురాలు ఒంటరిగా నివస్తుంది. లోక్యతండాలోని తన అక్క ఇంటికి తరచూ వెళ్లేదని గత 3నెలలుగా ఇక్కడే ఉంటూ ఈ నెల 21న అనార్యోగ కారణంగా మిర్యాలగూడలో వైద్యం చేయించుకునేందుకు వెళ్లి తిరిగి రాలేదని తెలిపారు. బాధితురాలి బావ ధనావత్ శంకర్ ఆమె ఆచూకి కోసం బంధువులు, స్నేహితుల వద్ద వెతికినా సమాచారం లేదని,అన్నారం గ్రామానికి చెందిన సింగం విజయ్‌పై అనుమానం ఉన్నట్లు బాధితురాలి బావ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వీరశేఖర్ తెలిపారు.




## మధ్యాహ్న భోజన కార్మికులకు న్యాయం చేయాలి

మేళ్ళచెరువు సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం జరిగిన మధ్యాహ్న భోజన కార్మికుల నిరసనలు, సభలో మండల సిపిఎం కార్యదర్శి వట్టెపు సైదులు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు న్యాయం చేయాలని, పెంచిన వేతనాలు అమలు చేయాలని, పెండింగ్ బిల్లులు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత, బీమాసౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాలలో లక్షిమ్మ, కవిత, సైదమ్మ, నాగేంద్రమ్మ, శివపార్వతి, సునీత,భూలక్ష్మి, అన్ని గ్రామాల మధ్యాహ్న బోజన కార్మికులు పాల్గొన్నారు.

## వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఇవ్వాలి

మేళ్ళచెరువు సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



మండలకేంద్రమైన మేళ్ళచెరువులో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వ్యవసాయమునకు 24 గంటల కరెంటు ఇవ్వాలని రాస్తారోకో, నిరసనల కార్యక్రమాలు నిర్వహించారు. పైర్లకు సరిపడా పూర్తి స్థాయిలో కరెంటు ఇవ్వాలని కోరుతూ విద్యుత్ అధికారులకు వినతిపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమాలలో సోమిరెడ్డి వెంకటరెడ్డి, మల్‌రెడ్డి కోటిరెడ్డితోపాటు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

మహిళ సమాఖ్య ఆర్.పిలకు ప్రభుత్వం రూ. 2వేల వేతనం పెంపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం నేరేడుచర్లలోని ప్రధాన కూడలి వద్ద బిఆర్‌టియు కార్మిక విభాగం, అనుబంధ సంఘం, ఆర్పీ యూనియన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రులు కెటిఆర్, జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్మిక సంఘం అధ్యక్షులు పచ్చిపాల ఉపేందర్, మున్సిపాల్టీ చైర్మన్ చందమల్ల జయబాబు, పట్టణ ఎన్నికల ఇంఛార్జ్ కొణతం సత్యనారాయణరెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పి రెడ్డి, గ్రంధాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ గుర్రం మార్కండేయ, మత్స్యశాఖ చైర్మన్ యామిని వీరయ్య, వార్డు కౌన్సిలర్ షేక్ బాష, బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి పెద్దసైదులు, ఇంజమూరి రాములు, ఆర్పీ యూనియన్ అధ్యక్షురాలు అనంతలక్ష్మి, నాగమణి, కృష్ణకుమారి, రాంబాబు, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఆకుపచ్చ తెలంగాణ ప్రాంతంగా మార్చిన చరిత్ర కెసిఆర్ ప్రభుత్వానిదే

తుంగతుర్తి 29 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రాన్ని పచ్చటి తెలంగాణ ప్రాంతంగా మార్చడంతో పాటు కాళేశ్వరం జలాలతో ఈ ప్రాంత రైతాంగానికి రెండు పంటలకు సరిపడా నీళ్లు ఇచ్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే చెందుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో 45 కోట్ల నిధులతో 100 పడకల ఆసుపత్రి భవనానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు. వంద పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని త్వరలో పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తాను కృషి చేస్తానని అన్నారు. మోత్కూర్‌లో కూడా 30 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. కులాలకు మతాలకు అతీతంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు దేశంలోనే తెలంగాణ రాష్ట్రం దిక్సూచిగా మారిందన్నారు. కాంగ్రెస్ పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 10 కోట్లకు కాంగ్రెస్ ఎమ్మెల్యే సీట్లను అమ్ముకుంటున్నారని ఆ పార్టీ వారే చెప్పుతున్నారని అన్నారు. రేపు రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీకి అప్పజెప్పితే రాష్ట్రాన్ని అమ్మేస్తారని అన్నారు. కాంగ్రెస్‌లో ఆర్ గ్యారంటీలు చేశారని అసలు కాంగ్రెస్‌కు వారంటీ లేదని గ్యారెంటి ఏంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్రం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ఎక్కడ అమలు కావడం లేదని ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం ఇస్తున్న 24 గంటల కరెంట్ దేశంలోనే మన రాష్ట్రం ముందుందని అన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో పెన్షన్ 1000 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని కరెంట్ కూడా రోజుకు 7 గంటలు కూడా ఇవ్వడం లేదని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మూడు గంటల కరెంట్ చాలని అంటున్నారని 24 గంటల కరెంట్ ఇచ్చే బిఆర్ఎస్ ప్రభుత్వం కావాలా లేక మూడు గంటలు కరెంట్ ఇచ్చే కాంగ్రెస్ పార్టీ కావాలా అని ప్రజలను అడిగారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు అప్పులు ఆత్మహత్యలు కరెంట్ బాధలు ఉండేవని నేడు కెసిఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు నాణ్యమైన కరెంట్‌తో పాటు ఎరువులు అందుబాటులో ఉంచడంతో పాటు రైతులు పండించిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఏ గ్రామానికి వెళ్లిన సిసి రోడ్లు ఇంటింటికి తాగునీరు ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి, కెసిఆర్ కిట్, ఉచిత కరెంట్ ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అమలుపరుస్తున్నామని అన్నారు. కాళేశ్వరం జలాలతో 1,25000 ఎకరాలకు నీళ్లు అందిస్తున్నామని అన్నారు. దళితుల ఆర్థిక అభివృద్ధి సాధించడం కోసం దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి దళితుల జీవితాల్లో వెలుగులు నింపామని అన్నారు. గతంలో తుంగతుర్తి ప్రాంతం రక్తం ఏరులై పారేదని నేడు తుంగతుర్తి ప్రాంతం నీళ్ల కుండగా మారిందన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తల ఉత్సాహాన్ని చూసి మళ్లీ గాదరి కిషోర్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 స్థానాలు బిఆర్ఎస్ అభ్యర్థులు గెలుస్తారని అన్నారు. నేడు రాష్ట్రంలో రైతులు వర్షం కోసం ఎదురు చూడకుండా ఉన్నారని అది కాళేశ్వరం ప్రాజెక్టు వల్లనే తుంగతుర్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోని చెరువులు నిండుకుడలా ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో కరువు అనేది లేదని అన్నారు. వరి పంటను అత్యధికంగా సాగు చేసే రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్రం ముందు వరుసలో ఉందని అన్నారు. బీడు భూములను సస్య శ్యామలంగా మార్చిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కిందన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందడానికి కెసిఆర్ అనుసరించిన విధానమే ముఖ్యమన్నారు. కాంగ్రెస్ నాయకులు ప్రజలను మోసం చేయడానికి ముందుకు వస్తున్నారని వారి మాటలను నమ్మవద్దని అన్నారు. ఈ ప్రాంతానికి కాళేశ్వరం జలాలు రావడానికి ఎమ్మెల్యే గాదరి కిషోర్ ఎంతో కృషి చేశాడని ఆయనను మరోసారి గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని ఒకవైపు కరెంట్ లేక మరోవైపు సరిపడా ఎరువులు దొరక్క ఇబ్బందులు పడ్డారని అన్నారు. కెసిఆర్ తలపెట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుతోనే తుంగతుర్తి ప్రాంతం సస్య శ్యామలమైందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో రాత్రి పగలు తేడా లేకుండా కెసిఆర్ చేసిన కృషితో పచ్చని పొలాలు ఉన్నాయని అన్నారు. 60 ఏళ్లలో చేయని అభివృద్ధి ఈ తొమ్మిదేళ్లలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన ఘనత కెసిఆర్‌కు దక్కిందన్నారు. గాదరి కిషోర్ నాయకత్వమే ఈ ప్రాంతానికి కొండంత అండ అని అన్నారు. భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం నెంబర్‌వన్‌గా మారిందన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈ ప్రాంతం హత్యలకు నిలయంగా ఉండేదని ఎమ్మెల్యే గాదరి కిషోర్ ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పరిచాడని మంత్రి జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ధీటుగా బిఆర్ఎస్ మెనిఫెస్టో ఉంటుందని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి స్వచ్ఛమైన నీరు ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. తండాలను గ్రామపంచాయతీలుగా చేయడంతో పాటు ఎస్టీ కులాల వారికి 10 శాతం రిజర్వేషన్ ఆసరా పెన్షన్లు పెంచిన చరిత్ర తమకు ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో కెసిఆర్ ప్రభుత్వానికి అండగా ఉండి సంక్షేమ పథకాలు కొనసాగేటట్లు చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, బిఆర్ఎస్ రాష్ట్ర యుగంధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.







## విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోవాలి

తిరుమలగిరి సాగర్, సెప్టెంబర్ 29,

ప్రభాతవార్తః విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీవో గంధం పద్మావతి అన్నారు. శుక్రవారం పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా తిరుమలగగిరి హైస్కూల్, కస్తూరిభా పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు పౌషణ అభియాన్ కార్యక్రమంలో తృణ ధాన్యాలు, చిరు ధాన్యాలు, అకుకూరలు, పౌష్టికాహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు, కిషోర్ బాలికలు వారు తీసుకునే అహారం, వ్యక్తిగత పరిశుభ్రత, రక్తహీనత తదితర అంశాలను విద్యార్థులకు తెలిపారు. బాల్య వివాహాలను అరికట్టాలని, అడ పిల్లలను చదివించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఝాన్సీ, పుష్ప తదితరులు ఉన్నారు.

## రైతులకు అండగా సహకార సంఘాలు

ఆలేరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:



రైతులకు అండగా ప్రాథమిక సహకార సంఘాలు నిలుస్తున్నాయని ఆలేరు పీఏసీఎస్ చైర్మన్ మొగులగాని మల్లేష్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాసభలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల హాయంలో సహకార సంఘాలు నిర్వీర్యమై ఉన్నాయన్నారు. అనంతరం లబ్దిదారులకు లక్ష రూాయాల రుణమాఫీ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ చింతకింది చంద్రకళ, డైరెక్టర్‌లు గవ్వల నర్సింహులు, కుళ్ల సిద్దులు, చింతకింది చంద్రకళ, మారుపల్లి బిక్షపతి, ఏఎంసీ డైరెక్టర్ కుండే సంపత్, రైతులు కుళ్ల వెంకటేస్, బాలయ్య, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రీషుని సేవలో దత్తపీఠం పరివ్రాజ చార్య వర్య శ్రీ దత్త విజయానంద తీర్థ స్వామిజీ

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయానికి దత్త పీఠం పరివ్రాజ చార్య వర్య శ్రీ దత్త విజయానంద తీర్థ స్వామిజీ మైసూర్ వారు దర్శనార్థమై విచ్చేసారు. ముందుగా కొండ క్రింద గల శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత మండపం నందు చాతుర్మాస్య దీక్ష ముగించుకుని, భగవద్గీత నందు పదకొండవ అధ్యాయం పారాయణం గావించి, తాను లోకకళ్యాణార్థమై విశ్వరూప విజయ యాత్రను యాదాద్రి దేవస్థానం నుండి ప్రారంభిస్తున్నట్లు తెలియజేశారు. వారికి ఆలయ మర్యాదలచే, పూర్ణకుంభ స్వాగతంతో దర్శనం ఏర్పాట్లు గావించబడ్డాయి. తదుపరి వాఉ అనుగ్రహాభాషణము గావిస్తు ఆలయము శిల్ప సౌందర్యంతో అద్భుతంగా ఉందని, చాలా తక్కువ సమయంలో ఈ నిర్మాణము పూర్తిగాంచినందుకుగాను ప్రభుత్వం వారికి, అహర్నిశలు కష్టపడ్డ ఇంజనీర్లకు



అభినందనలు తెలియజేశారు. తదుపరి శివాలయం నందు ప్రత్యేక పూజలు గావించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహనాధికారి గీత రెడ్డి, మధు సుధన్ చీఫ్ ఆర్కిటెక్ట్, ఉప కార్యనిర్వహణాధికారి, ప్రధాన అర్చకులు, వేద పండితులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తుంగతుర్తి ఆశీర్వాద సభకు తరలివెళ్లిన నాయకులు

తిరుమలగిరి 29 ప్రభాతవార్త



తుంగతుర్తిలో జరిగిన 100 పడకల ఆసుపత్రి శంకుస్థాపన మరియు ప్రజా ఆశీర్వాద సభకు తిరుమలగిరి మున్సిపాల్టీ కేంద్రంలోని 4వ వార్డు నుండి మార్కెట్ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ కందుకూరి లక్ష్మయ్య, కౌన్సిలర్ బత్తుల శ్రీనివాస్, అనగందుల మల్లేష్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## చేనేత పారిశ్రామిక సహకార సంఘ 70వ వార్షికోత్సవ మహాసభ

భువనగిరి ప్రభాతవార్త:

భువనగిరి చేఏత పారిశ్రామిక సహకార సంఘ 70వ వార్షికోత్సవ మహాసభ సర్వసభ్య సమావేశం శుక్రవారం సహకార సంఘ భవనంలో జరిగింది. సహకార సంఘ అధ్యక్షులు గర్దాస్ బాలయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరైన జిల్లా చేనేత సహాయ సంచాలకులు విద్యాసాగర్ మాట్లాడుతూ.. చేనేత కార్మికులు కళాకారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పథకాల గురించి వివరించారు. 2022-23 వార్షిక నివేదికను సంఘం అకౌంటెంట్ చదివి వినిపించగా సభ్యులు ఆమోదించారు. సభ్యులు అడిగిన పలు అనుమానాలను సంచాలకులు నివృత్తి చేశారు. ఈ వార్షికోత్సవ సబలో మాజీ ఎంపీపీ బడుగు సత్యనారాయణ, ఎన్.కిషన్, కార్యదర్శి ఎలగందుల కర్ణాకర్, ఏలి నరసింహ, తిరందాసు బాలయ్య, కర్నాటి భద్రమ్మ, గర్దాసు సుదర్శన్, బడుగు దానయ్య, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## రైతు బంధు కమిటీ సభ్యులుగా జంగ శ్రీను, డబ్బేటి శైలజన

మోత్కూరు, ప్రభాతవార్త :

మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన జంగ శ్రీను, డబ్బేటి శైలజను రైతు బంధు సమితి జిల్లా కమిటీ సభ్యులుగా నియమిస్తున్నట్లు తుంగతుర్తి ఎమ్మెల్యే డా.గాధరి కిషోర్‌కుమార్ శుక్రవారం ఒక పత్రిక ప్రకటనను విడుదల చేశారు. దీంతో మోత్కూరు మండల వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జంగ శ్రీను, దబ్బేటి శైలజలు ఎమ్మెల్యే గాధరికిషోర్‌కుమార్‌కు ధన్యవాదాలు తెలియజేశారు.

# రేపటితో ముగియనున్న గడువు

చండూరు,29సెప్టెంబర్,(ప్రభాతవార్త):



2వేల రూపాయల నోట్లను మార్చుకునేందుకు గడువు రేపు ముగియనుంది. ఈ పెద్ద నోటుమార్పిడికి సెప్టెంబర్ 30వరకు గడవు ఇస్తూ ఆర్‌బిఐ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే.దీంతో ఈ నోటు మార్చుకోవడానికి నేడు ,రేపు మాత్రమే సమయం ఉంది. ఆ తరువాత ఎలాంటి నిర్ణయం తీసుకునేది ఇప్పటివరకు ఆర్‌బిఐ వెల్లడించలేదు. 2 రూపాయల నోటు పూర్తిగా ఉపసంహరించుకున్నట్లు ఈ ఏడాది మేలో ఆర్‌బిఐ ప్రకటన చేసిన విషయం తెలిసిందే.

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2016న 2వేల రూపాయల నోటును ప్రవేశపెట్టింది.అవినీతి నల్లధనం మరియు నకిలీ కరెన్సీ ని అరికట్టేందుకు ప్రభుత్వం చేపట్టిన డీమోనిటేషన్ వ్యాయామంలో భాగంగా ఈ విలువ కలిగిన నోటు ప్రవేశపెట్టారు.అదేరోజున 500,1000 రూపాయలనోటు రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించడానికి పాత నోట్లను చెల్లుబాటు చేయబడమే డిమోనిటైజేషన్ ఉద్దేశం. ప్రారంభంలో ఏటిఎంలు, నగదు పంపిణీ వ్యవస్థల రీ క్యాలిబ్రేషన్ కారణంగా 2వేల రూపాయలనోటు చలామణి పరిమితం చేయబడింది. అయితే ఈ ప్రక్రియ ముగుస్తున్న కొద్ది నోటు విస్తృతంగా చలామణికి అందుబాటులో వచ్చింది. నోటుమార్పిడికి సెప్టెంబర్ 30వరకు గడవు ఇస్తూ ఆర్‌బిఐ నిర్ణయం తీసుకున్న క్రమంలో నోట్లు బ్యాంకు ఖాతాలలో మార్చుకోవచ్చు లేదా డిపాజిట్ చేయవచ్చు.కాగా ప్రభుత్వ ప్రకటన తరువాత వ్యక్తులు 2వేల రూపాయల నోట్లను పెట్రోల్‌బంకులు, దుకాణాలలో చెల్లింపులు చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.




## కంకర రోడ్డు కాదేది అనర్హం సిసిరోడ్డు...?

మర్రిగూడ,29 సెప్టెంబర్,(ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనులలో భాగంగా నిర్మించిన సిసి రోడ్లు మూడు నెలలకే మూన్నాళ్ల ముచ్చటగా మారిన వైనం మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామం లో చోటుచేసుకుంది. పంచాయతీ రాజ్ అధికారుల పర్యవేక్షణ లోపించ దంతో కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా నాణ్యత ప్రమాణాలు పాటించకుండా వేసిన సిసి రోడ్ల నిర్మాణం కంకర తేలి కాలనీలో ప్రమాదకరంగా మారింది. నాణ్యతతో చేపట్టిన సిసిరోడ్ల నిర్మాణం 15నుండి 20 సంవత్సరాల వరకు కాలపరిమితి ఉంటుంది. అయితే రాంరెడ్డిపల్లిలో సిసి రోడ్ల నిర్మాణం 60రోజులలోనే కంకర తేలిపోవడంతో గ్రామస్తులు అధి కారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. ఈ విషయంపై పంచాయతీరాజ్ ఏఈ యశ్వంత్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా నాణ్యత లోపించిన సిసి రోడ్ల నిర్మాణం నిలిపివేశామని, ఎలాంటి అవకతవకలు లేకుండా వెంటనే పునర్నిర్మాణం చేపట్టి గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూస్తామని ఆయన తెలిపారు.

# గ్రామాల అభివృద్దే లక్ష్యంగా నిరంతర కృషి : ఎమ్మెల్యే కూసుకుంట్ల

చౌటుప్పల్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దడం కోసం నిరంతరం పాటుపడుతున్నట్లు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని దండుమల్కాపురం, కొయ్యలగూడెం, నాగారం, అల్లాపురం, పీపల్‌పహాడ్, ఎల్లంబావి, పంతంగి, మందోళ్లగూడెం, చిన్నకొండూరు, పెద్ద కొండూరు, ఎస్.లింగోటం గ్రామాల్లో చేపట్టిన సిసి రోడ్లు, డ్రైనేజి నిర్మాణ కాలువల పనులను ఆయన శుక్రవారం ఆయా గ్రామాల్లో చేపట్టిన పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాధాన్యత క్రమంలో గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు శక్తి వంచన లేకుండా కృషి చేస్తాన్నారు. ఈ కార్యక్రమాల్లో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నిరంజన్‌లతో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ నాయకులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## అక్రమ అరెస్టులను ఖండించాలి

చిట్యాల, సెప్టెంబర్ 29,(ప్రభాతవార్త):



మధ్యాహ్న భోజన కార్మికులకు ముఖ్యమంత్రి కెసిఆర్ 18నెలల క్రితం వేతనం పెంచుతున్నట్లు ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ డిఈఓ కార్యాలయం చేపట్టిన ధర్నా కార్యక్రమానికి వెళుతున్న కార్మికుల అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్ అన్నారు. ముఖ్యమంత్రి కార్మికులకు ఇస్తానన్న రూ.2వేలు అదనపు వేతనాన్ని ప్రకటించి 18నెలలు గడుస్తున్న అమలు చేయలేదని విమర్శించారు. ప్రకటించిన తేది నుండి ఏరియర్స్‌తో కలిపి చెల్లించాలని డిమాండ్‌చేశారు. గతంలో టోకెన్ సమ్మె ఫలితంగా విద్యాశాఖమంత్రి సబితా ఇంద్రారెడ్డి కమీషనర్ అరుణకుమారిని కలిసి వినతి పత్రం అందజేసిన సందర్భంగా పెండింగ్ బిల్లులు,పెంచిన వేతనాన్ని వారం రోజుల్లో విడుదల చేస్తామని ప్రత్యేక ప్రకటనలో హామీ ఇచ్చారని గుర్తుకు చేశారు. నేటికి అమలు కాలేదన్నారు. ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు మేడి హంస, మేడి లలిత, అవిశెట్టి సత్తమ్మ, జయమ్మ, లక్ష్మి,పార్వతమ్మ, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ స్పూర్తితో ఉద్యమించాలి

చిలుకూరు, సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త ;

యువత భగత్ సింగ్ స్పూర్తితో ఉద్యమించాలని సంఘం అధ్యక్షులు షేక్ జావిద్, సభ్యులురెమిడాల రాజు అన్నారు. భగత్ సింగ్ 116వ జయంతి సందర్భంగా భగత్ సింగ్ యూత్. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని జెర్రిపోతులగూడెం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు భగత్ సింగ్ పాత్ర అనే అంశం పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వ్యాసరచన పోటీలలో విజేతలకు భహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ బొల్లెపల్లి కోటయ్య, యూత్ సభ్యులు రెడపంగు వెంకటేశ్వర్లు, పెండెం వెంకయ్య, ప్రదానోపాద్యాయులు గద్దం కృష్ణారెడ్డి, ఉపాద్యాయులు రవికుమార్, శ్రీనివాస్, నాగరాజు, దనమూర్తి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## హరీష్‌రావుకు ఘన స్వాగతం

చిట్యాల, సెప్టెంబర్ 29,(ప్రభాతవార్త):



నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్స వానికి విచ్చేసిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీర్ హరీష్‌రావుకు చిట్యాలలో ఘనస్వాగతం పలికారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకటరెడ్డి మంత్రికి శాలువాలతో సన్మానించారు. మంత్రికి ఆహ్వానం పలికిన వారిలో వైస్ చైర్మన్ కూరెల లింగస్వామి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, నాయకులు సాగర్ల గోవర్ధన్, మెండే సైదులు,జిట్ట చంద్రకాంత్, రుద్రవరం యాదయ్య, ముబీన్, దాసరి నరసింహ,కోనేటి యాదయ్య, పోలేపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తలసానిని కలిసిన యాదవ సంఘం ప్రతినిధులు

బీబీనగర్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను యాదవ సంఘం నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ యాదవ సంఘం మండల అధ్యక్షులు గుండు బసవయ్య యాదవ్, ఉపాధ్యక్షులు పర్వతం రాజు, గుండెబోయిన స్వామి, గుండు కొమురయ్య, తిప్రబోయిన ఐలయ్య, శెట్టి రాములు, ఏర్పుల నాగరాజు, వీర మల్లేశం, సన్నిబోయిన ప్రసాద్, పర్వతం కృష్ణ, శ్రీహరి, జంగయ్య, మాజీ సర్పంచు మల్లేశం, జంగ మహేష్, మల్లేశం, చీనాల వెంకటేశం తదితరులున్నారు.

## తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన ఆశావర్కర్లు

మర్రిగూడ,29 సెప్టెంబర్,(ప్రభాతవార్త):



మండలంలోని ఆశావర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 5వ రోజు సమ్మెలో భాగంగా శుక్రవారం స్థానిక తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న ఆశల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య ప్రభుత్వాన్ని కోరారు. వారి సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని,నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. ఫిక్స్‌డ్ వేతనం 18వేలు, ప్రమాదభీమా, ఉద్యోగభద్రత, హెల్త్ కార్డులు, ఈ ఎస్.ఐ.పిఎఫ్ తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రమాదభీమా 5లక్షలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5లక్షల ఇవ్వాలని,పనిభారం తగ్గించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆశావర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు మట్ట భాగ్యమ్మ, జంపాల వసంత, ఏర్పుల పద్మ, కాలం సుజాత, భీమనపల్లి అరుణ, జాజాల అనిత, వందుల పద్మ, పొనుగోటి సునీత, బుసిరెడ్డి ధనమ్మ, పల్లె కంసల్య,తదితరులు పాల్గొన్నారు.

## పడమటి సోమారంలో హుండీ లెక్కింపు

బీబీనగర్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

బీబీనగర్ మండలం పడమటి సోమారం గ్రామంలోని ఆలయ హుండీ లెక్కింపు శుక్రవారం జిల్లా దేవాదయ శాఖ పరిశీలకులు బి.సుమతి, కార్యనిర్వహణ అధికారి నరేందర్‌రెడ్డి, సర్పంచు గణేష్ సమక్షంలో హుండీ లెక్కించగా, 5.86 లక్షల ఆదాయం వచ్చింది. ఈ లెక్కింపులో అర్చకులు దుర్వుల ప్యాసింగ్, ముత్యాలు, బస్వయ్య, విజయ, వీరయ్య, నిత్యానందం, వాణి తదితరులున్నారు.

# తెలంగాణలో పోటీ చేసేందుకు కాంగ్రెస్‌కు అభ్యర్థులు కరువు

### వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు

**భువనగిరి ప్రభాతవార్త :** యాదాద్రి జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి హరీష్ రావు కాంగ్రెస్, బీజేపీ చెప్పే మాటలు నమ్మవద్దని మంత్రి అన్నారు. ఈసారి బీఆర్ఎస్ మేనిఫెస్టో కాంగ్రెస్, బీజేపీ దిమ్మ తిరిగేలా ఉంటుందని, త్వరలో సీఎం కేసీఆర్ శుభవార్త చెబుతారని మంత్రి హరీశ్‌రావు అన్నారు. శుక్రవారం రామన్నపేట మండలంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నాడు నేను రాను బిడ్డో సర్కారు దవాఖాన అంటే, నేడు సర్కారు దవాఖానకే పోతా అంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి 30, 40 నియోజకవర్గాల్లో పోటీ చేసేందుకు సభ్యులు లేరన్నారు. ఇక్కడి నాయకుడు ఒకరు 24 గంటల కరెంట్ రావడం లేదు అంటున్నారని, అందులో వేలుపెట్టి చూడు కరెంట్ వస్తుందా లేదా తెలుస్తుందంటూ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పాలనలో ఉచిత కరెంట్ అని ఉత్త కరెంట్



చేశారన్నారు. కాంగ్రెస్ నాయకులు కరెంట్ గురించి మాట్లాడితే సూర్యుడి మీద ఉమ్మి వేసినట్లే అని అన్నారు. ఓట్ల కోసం ఆపద మొక్కులు కాంగ్రెస్‌వి అంటూ మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యలు చేశారు.

# పనులను పర్యవేక్షించాలి

### ప్రభాతవార్త సూర్యాపేట

అక్టోబర్ 2న సూర్యాపేట పాత కలెక్టరేట్‌భవనంలో ఐటి హబ్‌ను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు, విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ప్రారంభిస్తున్న నేపథ్యంలో శుక్రవారం పనులను కలెక్టర్ ఎస్.వెంకట్రావు పరిశీలించారు. నిరంతరం పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు. పట్టణంలో పారిశుద్ధ్య పనులు నిరంతరం కొనసాగాలని వార్డుల వారిగా శానిటరీ ఇన్స్‌పెక్టర్లు పర్యవేక్షణ చేయాలన్నారు. ఐటి హబ్ పనులను పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని కూడా పరిశీలించారు. ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరగనున్నందున అధికారులు సమన్వయంతో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రియాంక, ఎ.వెంకట్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, తహశీల్దార్ శ్యాంసుందర్‌రెడ్డి, పాల్గొన్నారు.



# కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ



**వలిగొండ ప్రభాతవార్త :** వలిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి మాంటిసోరి హై స్కూల్ వెనుక కాలనీలో నాగారం గ్రామానికి చెందిన ఒక కుటుంబం నివాసం ఉంటుండగా బాలికకు తీవ్ర జ్వరం రావడంతో స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని జ్వరం తగ్గక పోవడంతో నల్లగొండలో వైద్యులు పరీక్షలు నిర్వహించి డెంగ్యూగా ఈనెల 10న నిర్ధారించడం జరగడంతో శుక్రవారం జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి బాలిక నివాసం ఉంటున్న ప్రదేశానికి ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక వైద్యురాలు డాక్టర్ జ్యోతిని డెంగ్యూ కేసు నమోదు అయిన వెంటనే ఎలాంటి చర్యలు చేపట్టారో ప్రశ్నించారు. ఈనెల 10న డెంగ్యూ కేసు నమోదు అయినట్లు సమాచారం తెలిసిన వెంటనే ఈ ప్రాంతాన్ని శానిటేషన్ చేయించి, పరిసరాలను శుభ్రం చేయడం జరిగిందని, ప్రస్తుతం పాప ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు. కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ.. గ్రామంలో శానిటేషన్, పరిసరాల పరిశుభ్రత పాటించి, దోమల నివారణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కేదారేశ్వర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, సర్పంచ్ బోళ్ల లలిత, సూపరిండెంట్ సువర్ణ, ఏఎన్ఎం శ్రీలక్ష్మి, సీహెచ్ఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా పకడ్బందీగా రూపొందించాలి



**ప్రభాతవార్త సూర్యాపేట :** జరగబోయే సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు ఓటర్ల జాబితా కీలకమని తుది ఓటర్ల జాబితా పకడ్బందీగా రూపొందించాలని ఓటరు జాబితా పరిశీలకురాలు కె.నిర్మల సూచించారు. కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం ఏఆర్ఓ, ఎఈఓ, ఆర్డీఓలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఓటర్ల నమోదు, తొలగింపులు మార్పులు, చేర్పుల దరఖాస్తులపై నాలుగు నియోజకవర్గాల్లోని మండలాల వారిగా ఆమె పరిశీలించారు. ఓటర్ల జాబితా రూపొందించడంలో పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దన్నారు. ఓటర్ల జాబితాకు సంబంధించిన రికార్డులన్ని తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. జిల్లాలో 2023 అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్నవారందరికీ ఓటు హక్కు కల్పించాలని సూచించారు. జిల్లా ఎన్నికల అధికారి వెంకట్రావు మాట్లాడుతూ ఫాం 6,7,8 దరఖాస్తులకు సంబంధించి సత్వరమే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఎన్ని దరఖాస్తులు అందాయో తెలియచేశారు. ఓటర్ల జాబితాల్లో పొరపాట్లు లేకుండా పరిశీలిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సిహెచ్ ప్రియాంక, వెంకట్‌రెడ్డి, ఆర్డీఓలు సూర్యనారాయణ, జగదీశ్వర్‌రెడ్డి, తహశీల్దార్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

### ॥ గ్రామాలోల్లో చేపట్టిన ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలంలో శుక్రవారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించారు. ఉదయం నుండి రాత్రి వరకు మండలంలోని 11 గ్రామాలలో 24 అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు, ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు స్వాగతం పలికారు. సన్మానం చేశారు. ఈ సందర్భంగా గొంగిడి సునీత మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలు ప్రతి గడపకు చేరాయని, ఏదో ఒక పథకాన్ని అందరూ లబ్ధి పొందారని, వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మరిన్ని పథకాలను అమలు చేయనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, మండల పార్టీ అధ్యక్షులు రాజిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్లు ఆర్కాల గాలిరెడ్డి, చింతలపూరి వెంకట్ రామ్‌రెడ్డి, గొల్లపల్లి రామ్‌రెడ్డి, ఎంపీపీ గోపగాని బాలమని యాదగిరి గౌడ్, సందుల భాస్కర్ గౌడ్, పల్లె సంతోషన గౌడ్, సట్టు తిరుమలేశ, ఎర్రగోకుల జాశవంత్, బెడిదే వీరేశం, గౌటె లక్ష్మణ్, ఆయా గ్రామాల సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సునీతకు హైకోర్టు జరిమానా అవాస్తవం

### -కాంగ్రెస్ నాయకుడు అయోధ్యరెడ్డిపై పరువు నష్టం దావా వేస్తాం
### -ప్రభుత్వ విప్ న్యాయవాది ఎంఎ రహీం

**భువనగిరి ప్రభాతవార్త :** ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డికి తెలంగాణ హైకోర్టు జరిమానా విధించిదని చెప్పడం వాస్తవం కాదని, తప్పుడు ఆరోపణలు మాత్రమే అని న్యాయవాది ఎంఎ రహీం అన్నారు. హైకోర్టు న్యాయస్థానం 10వేల జరిమానా విధించారని, ప్రసార మాధ్యమాలు, కథనాలు రావడంపై ఆమె తరపున వాదిస్తున్న న్యాయవాది ఎంఎ రహీం శుక్రవారం విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి వివరించారు. 2018లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి ఎన్నికల కమిషన్‌కు తన ఆస్తుల వివరాలను అఫిడవిట్‌లో తప్పుగా చూపెట్టారని సాయిని సతీష్‌కుమార్ అనే వ్యక్తి 2019లో హైకోర్టులో కేసు వేయడం, అతడు చనిపోయిన తరవాత కాంగ్రెస్ పార్టీ నాయకుడు బోరెడ్డి అయోధ్యరెడ్డి అదే కేసులో ఇంప్లిమెంట్అయ్యి హైకోర్టు 10 వేల జరిమానా విధించారని తప్పుడు ప్రచారం సరైన పద్ధతి కాదన్నారు. కోర్టులో ఇంకా కేసు నడుస్తున్నదని, తుదితీర్పు రాకున్నా, పెండింగ్‌లో ఉన్న కేసు పట్ల అర్ధరహిత ఆరోపణలు చేసి తప్పుదోవ పట్టిస్తున్నారని న్యాయవాది అన్నారు. ఎన్నికలలో పోటీ చేసేటప్పుడు ఖచ్చితంగా పూర్తి ఆసుల వివరాలు సమర్పించాల్సి ఉంటుందని, లేకపోతే ట్రూటినిలో అనర్హత వేస్తారని తెలుసుకోవాలని, తన క్లయింట్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆమె ఆస్తులని గజంతో సహా ఎన్నికల కమిషన్‌కు సమర్పించారని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు పొంది రెండు పర్యాయాలు ఎంఎల్ఏగా విజయం సాధించిన ఆమెపై కక్షపూరితంగా వ్యవహరించడం సిగ్గుచేటని విమర్శించారు. ఎంఎల్ఏగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్గా ప్రజలలో సుస్థిర స్థానం





సంపాదించిన ఆమె ముచ్చటగా మూడవ సారి గెలువు దిశగా ఉండటంతో ఓర్వలేని ఈ ఆరోపణలను ఖండిస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ బోరెడ్డి అయోధ్య రెడ్డి ఎంఎల్ఏ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డిపై చేస్తున్న నిరాధారమైన తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. అదేవిధంగా తప్పుడు ప్రచారంపై కోర్టు ఆఫ్ కంటెమ్ట్‌తో పాటుగా పరువు నష్టం దావా కూడా అయోధ్య రెడ్డిపై వేస్తున్నామని తెలిపారు. ఖచ్చితంగా హై కోర్టుపై పూర్తి విశ్వాసం నమ్మకం తమకు ఉందని, కేసును గెలిచి ఎంఎల్ఏ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డిపై ఆరోపణలు ఆధారం లేనివని నిరూపిస్తామని చెప్పారు.